ప్రజాశక్తి

ఆదివారం 6 ఏప్రిల్ 2025   8 పేజీలు

గుంటూరు

పల్నాడు

అకాల వర్షం-అపార నష్టం

- పంటలను తడిపిన వాన
- మూడ్రోజులుగా అవస్థలు పడుతున్న రైతులు

మాచర్ల మండలం అలుగురాజుపల్లి వద్ద వర్షానికి దెబ్బతిన్న బొప్పాయి తోట

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి ఏదో రూపంలో రైతులను ఇబ్బంది పెట్టడం పరిపాటైంది. మూడ్రోజులుగా ఉమ్మడి జిల్లాలో అకాల వర్షాలు కురుస్తున్నాయి. దీంతో చేతికి అందివచ్చిన అన్ని రకాల పంటలకు ఏదో రూపంలో నష్టం వాటిల్లుతోంది. గుంటూరు, పల్నాడు జిల్లాలో శనివారం కురిసిన వర్షాలతో పంటలకు నష్టం వాటిల్లే పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను, మేడికొండూరు, ఫిరంగిపురం, వట్టిచెరుకూరు మండలాల్లో అకాల వర్షం కురిసింది. పెదకూరపాడు, అమరావతి, తాడికొండ, గుంటూరు రూరల్, పెదకాకాని, చేబ్రోలు తదితర మండలాల్లో ఒక మోస్తరు వర్షం కురిసి పొలాల్లోని మిర్చి తడిసిపోతుందని రైతులు ఉరుకులు, పరుగులు పెట్టారు. కళ్లాల్లో ఆరబోసిన మిర్చి తడవకుండా ఉండేందుకు పట్టాలతో రైతులు పరుగులు పెట్టారు.

గుంటూరు మిర్చి యార్డులో కూడా ఆరబోసిన మిర్చి తడవకుండా రైతులు నానా తంటాలు పడ్డారు. కోతలకు సిద్ధంగా ఉన్న జొన్న, మొక్కజొన్న, మినుము, పెసర, శనగ, మిర్చి పంటలకు వర్షం నష్టం చేసింది. ఉద్యాన పంటలకు కూడా నష్టం జరిగింది. ఈదురు గాలులకు అరటి, బొప్పాయి తదితర పంటలకు నష్టం వాటిల్లింది. చిలకలూరిపేట ప్రాంతంలో భారీ వర్షం వల్ల పొగాకు పంటకు నష్టం వాటిల్లింది. ప్రధానంగా కోతలకు సిద్ధంగా ఉన్న పొగాకు పంట తడవడం వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. మరోసారి వర్షం పడితే పొగాకు రంగు మారే ప్రమాదం ఉందని రైతులు తెలిపారు.

గుంటూరు నగరంలో భారీ వర్షం ▶ 2లో

తాడేపల్లి మండలం కుంచనపల్లిలో దెబ్బతిన్న పసుపు పంటను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

పసుపు క్వింటాళ్ రూ.15 వేలకు కొనాలి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

పసుపు పంటకు రూ.15 వేల మద్దతు ధరివ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు డిమాండ్ చేశారు. వర్షాలకు పసుపు పంట తడిసిన నేపథ్యంలో మండలంలోని కుంచనపల్లి జాతీయ రహదారి పక్కనున్న పసుపు కళ్లాలను రైతుసంఘ: నాయకులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ శుక్రవారం తెల్లవారుజామున వర్షానికి పసుపు పంట తడిసిందన్నారు. తాడేపల్లి, దుగ్గిరాల, కొల్లూరు, కొల్లిపర మండలాల్లో పసుపు పంట కళ్లాల్లో ఉండగా ▶ 2లో

ఆర్‌యుబి లేకుంటే ఆటో డ్రైవర్ల ఉపాధికి దెబ్బే

ఆటో కార్మిక సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

ప్రజాశక్తి-గుంటూరు

ఆటో డ్రైవర్ల జీవనోపాధి దెబ్బతినకుండా శంకర్ విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) నిర్మాణానికి ముందుగా రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్‌యుబి) నిర్మించాలని ఆటో కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో ఆటో కార్మిక సంఘాలతో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశం సిఐటియు గుంటూరు నగర ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు షేక్.మస్తాన్‌వలి అధ్యక్షతన నిర్వహించారు. సిఐటియు నగర ఉపాధ్యక్షులు కె.నళినీకాంత్ మాట్లాడుతూ నూతన బ్రిడ్జి కోసం ప్రభుత్వం ఆమోదించిన డిజైన్‌తో బ్రిడ్జి నిర్మిస్తే ఆటో డ్రైవర్ల జీవనం దెబ్బతింటుందన్నారు. ఆర్‌యుబి కూడా నిర్మించట్లేదన్నారు. నగరంలో దాదాపు 20వేల వరకూ ఆటో డ్రైవర్లు జీవనం సాగిస్తున్నారని, అత్యధిక భాగం శంకర్‌విలాస్ బ్రిడ్జి ద్వారానే ప్రయాణిస్తాయని అన్నారు. శంకర్ విలాస్ వద్ద ఆర్‌యుబి నిర్మించకపోతే కంకరగుంట గేటు వైపు, మూడు వంతెనెల వైపు రహదారులు ట్రాఫిక్‌ను తట్టుకునే అవకాశం లేదన్నారు. ముఖ్యంగా స్కూల్ ఆటోలు కూడా సమయానికి పిల్లలను గమ్యస్థానాలకు చేర్చే అవకాశం ఉండదన్నారు. అంతిమంగా ఆటో డ్రైవర్ల ఉపాధిపై ప్రభావం పడుతుందని చెప్పారు. కావున మూడు, నాలుగు నెలల్లో పూర్తయ్యే ఆర్‌యుబిని ముందుగా నిర్మించటం ద్వారా చిన్న చిన్న వాహనాలు ఆర్‌యుబి నుండి వెళతాయని, ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందన్నారు. సర్వీసు రోడ్లు కూడా వెడల్పు తక్కువగా ఉన్నాయని, వెడల్పు పెంచాలని కోరారు. సమావేశంలో ఐఎఫ్‌టియు ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.శంకర్రావు, ఎపిఎఫ్‌టియు ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం.రవి, వైఎస్ఆర్ ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు పవన్, స్కూలు ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం.మురళి సిఐటియు నగర తూర్పు, పశ్చిమ ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, బి.ముత్యాల రావు, ఆటో యూనియన్ నాయకులు గండికోట శంకర్రావు, కె.ఏడుకొండలు, రాంబాబు, బాలయ్య పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, ఇతర నాయకులు

13న సమైక్యత శంఖారావం సభ

ప్రజాశక్తి-గుంటూరు

మతసామరస్యాన్ని కాపాడాలని, మతోన్మాదాన్ని అరికట్టాలని కోరుతూ ఈనెల 13న విజయవాడ, సిద్ధార్థ కాలేజి ఆడిటోరియంలో జరిగే సమైఖ్య శంఖారావ మహాసభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్సీ, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ కె.ఎస్.లక్ష్మణరావు పిలుపునిచ్చారు. శనివారం బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ మహాసభకు ఎంపి, ప్రముఖ కవి, ఎఐసిసి మైనార్టీ విభాగం చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్‌ఘడి, ప్రముఖ సుప్రీం కోర్టు న్యాయవాది ప్రశాంత భూషణ్, సీనియర్ జర్నలిస్టు ఆనంద్‌వర్ధన్, పౌర హక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, సొసైటీ ఆఫ్ కమ్యూనల్ హార్మోని వైస్ ప్రెసిడెంట్ కె.విజయరావు, సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వి.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎ చిష్టీ మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రత, రాష్ట్ర అభివద్ధి కోసం జరిగే సమైక్యత శంఖారావం సదస్సులో లౌకిక వాదులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఎస్.హనుమంత్‌రెడ్డి, ముస్లిమ్ ఐక్యవేదిక నాయకులు షేక్.బాజీ ముస్లిం సమైక్యవేదిక నాయకులు హాజీ అబ్దుల్‌కలాం, ముస్లిమ్ హక్కుల పోరాట సమితి నాయకులు ఖాజావలి, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె బాష, సిఐటియు నాయకులు ఎమ్‌డి సలీం, నో ఆవర్ హిస్టరీ సంస్థ నాయకులు ఇమ్రాన్, ఇన్సాఫ్ నాయకులు ఎస్కే వలి పాల్గొన్నారు.

సుందరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అతిథులు

చిరుమేఘంలో సన్నివేశం

ఉత్సాహంగా ప్రారంభమైన నాటకోత్సవాలు

సర్రాజు బాలచందర్‌కు పుచ్చలపల్లి సుందరయ్య పురస్కారం - 8 లో

మున్సిపల్ కార్మికుల భిక్షాటన

17వ రోజుకు సమ్మె - పరిష్కారం అయ్యే వరకూ పోరాడతామని స్పష్టం 2 లో

కప్పం కోసం ఫ్యాక్టరీల మూత

గురజాల ఎమ్మెల్యేపై మాజీ ఎమ్మెల్యే ఆరోపణలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కప్పం కోసం బెదిరించడం వల్లే గురజాల నియోజకవర్గంలోని భవ్య, అంజనా, చెట్టినాడ్ సిమెంట్ ఫ్యాక్టరీలు మూతపడ్డాయని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఓ వీడియోను ఆయన శనివారం సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు. కొద్ది రోజుల క్రితం దాచేపల్లి మండలం తంగెడ గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాను పర్యటిస్తుండగా స్థానికంగా ఉంటున్న సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తన వద్దకు వచ్చి.. సిమెంట్ ఫ్యాక్టరీలను యాజమాన్యం మూసేయడంతో తమ పరిస్థితి దారుణంగా ఉందని చెప్పారని, ఫ్యాక్టరీలోని కొందరి అధికారులతో మాట్లడగా కూటమి పార్టీకి చెందినవారు ఫ్యాక్టరీ వాహనాలపై దాడి చేసి ఫ్యాక్టరీ మూసి వేసినట్లు చెప్పారని అన్నారు. ఫ్యాక్టరీ నడవాలంటే తమకు బస్తాకు రూ.5, రూ.10, రూ.20 చొప్పున చెల్లించాలని కొరినట్లు చెప్పారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఫ్యాక్టరీలను తెరిపించాలని డిమాండ్ చేశారు.

అకాల వర్షానికి బొప్పాయి, మొక్కజొన్నకు నష్టం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం అలుగురాజుపల్లి వద్ద అకాల వర్షానికి బొప్పాయి, మొక్కజొన్న పంట నేలకొరిగి అపార నష్టం వాటిల్లిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.అలుగురాజు పల్లి గ్రామానికి చెందిన రైతు పుసునూరి వెంకటరామయ్య గత నాలుగు నెలల క్రితం స్థానిక న్యూట్రన్స్ ఇంజనీర్ కళాశాల సమీపంలో కవులకు తీసుకున్న పొలం మూడు ఎకరాల్లో బొప్పాయి, ఐదు ఎకరాల్లో మొక్కజొన్న పంటలను వేశాడు.పంట చేతికి వస్తుండగా గత గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి పంట నేల కొరిగిపోయింది.రూ.12.5 లక్షల నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వెంకట్రామయ్య తన గోడు వెల్లబోసుకున్నాడు.

పిడుగుపాటుకు చెట్లు దగ్ధం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రత్తిపాడులో పిడుగు పాటుకు శనివారం పలు చెట్లు దగ్ధం అయ్యాయి. భారీ వర్షం కురవడంతోపాటు పిడుగు పడ టంతో చెట్లకు మంటలు వ్యాపిం చాయి. ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

బాబూజగ్జీవన్‌రామ్‌కు నివాళులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 118 జయంతి సందర్భంగా శనివారం స్థానిక మార్కెట్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలలువేసి ఘనంగా నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యేలు నక్కా ఆనంద్‌బాబు, నశీర్, గళ్ళా మాధవి, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్ తదితరులు ఉన్నారు. వైసిపి కార్యాలయంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు అధ్యక్షతన జగజ్జీవన్ రామ్ జయంతి సభ జరిగింది. కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ పులి శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి మేయర్ సజీల, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి సతీష్‌కుమార్ జగజ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

భారత స్వతంత్ర సమరయోధుడు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని తాడేపల్లి తహసిల్దార్ డి.సీతారామయ్య అన్నారు. శనివారం జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎంటిఎంసి పరిధిలోని తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న ఆయన విగ్రహానికి తాడేపల్లి తహసిల్దార్ డి.సీతారామయ్య, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీహార్ రాష్ట్రంలో అట్టడుగు వర్గాలలో జన్మించిన జగన్‌జీవన్ రావమ్ ఉన్నత విద్య అభ్యసించారన్నారు. భారత స్వతంత్ర ఉద్యమం పాల్గొన్నారన్నారు. భారత ప్రభుత్వం లో చిన్న వయసులోనే మొదటి క్యాబినెట్ మంత్రిగా చేరి అనేక సంవత్సరాలు కొనసాగి దేశానికి సేవలు అందించారని కొని యాడారు. అంటరాని వానిగా పరిగణించే సమాజంలో సమాన త్వాన్ని సాధించారని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రిజ్వాన, మండల సర్వేయర్ రవితేజ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె. వేదాంతరావు, కార్యాలయ సిబ్బంది వీఆర్వో లు, గ్రామ సర్వేయర్లు, గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి

మాజీ ప్రధాని బాబు జగజీవన్ రావు జయంతి వేడుకలు తాడేపల్లిలో ఘనంగా నిర్వహించారు. వైసిపి, టిడిపి ఆధ్వర్యంలో తాడేపల్లి సాయిబాబా గుడి వద్ద గల జగజీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో అట్టడుగు వర్గాలలో జన్మించిన జగన్‌జీవన్ రావమ్ ఉన్నత విద్య అభ్యసించారన్నారు. భారత స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. భారత ప్రభుత్వంలో చిన్న వయసులోనే మొదటి క్యాబినెట్ మంత్రిగా ఉంటూ అనేక సంవత్సరాలు కొనసాగి దేశానికి సేవలు అందించారని కొని యాడారు. కార్యక్రమంలో ఆ పార్టీలకు చెందిన పలువురు నాయ కులు పాల్గొన్నారు. ఉండవల్లిలో జొన్న శ్రీనివాసరావు ఆధ్వర్యం లో జయంతి వేడుకలు నిర్వహించారు.

కేసుల్లో శిక్షలు పడేలా కృషి చేయాలి

జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు సంబంధించి వివిధ న్యాయస్థానాల్లో విచారణలో ఉన్న కేసుల విచారణను వేగ వంతం చేసే విధంగా తగిన ప్రణాళికలు రూపొందించి, సంబంధిత పోలీస్ అధికారులతో సమన్వయం చేసు కుంటూ తగిన సాక్ష్యాధారాలను సమర్పించి నిందితులకు తగిన శిక్షలు పడే విధంగా చూడాలని జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ కోరారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం కోర్టు కానిస్టేబుళ్ళతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. న్యాయ స్థానాల్లో వివిధ కేసుల్లోని ముద్దాయిలు, రౌడీ షీటర్ల హాజరు, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్ల జారీపై దృష్టి సారించాలన్నారు. ఆయా కేసులకు సంబంధించి చార్జిషీట్లను కోర్టులో దాఖలు చేసిన తర్వాత వాయిదాలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేసి విచారణలో తగిన సాక్ష్యాలను కోర్టు ముందు వుంచి కేసుల విచారణ ప్రక్రియ చేపట్టే విధంగా కషి చేయాలని సూచించారు. వివిధ నేరాల్లో నిందితులుగా ఉన్న వారికి శిక్షలు పడే విధంగా సాక్ష్యాలను భద్రపర్చాలని కోరారు.

మాట్లాడుతున్న సత్యనారాయణ

భవన నిర్మాణ రంగాన్ని బలోపేతం చేయాలి

ప్రజాశక్తిత-గుంటూరు

గత కొన్ని సంవత్సరాలుగా నిస్తేజంగా ఉన్న నిర్మాణ రంగాన్ని తిరిగి బలోపేతం చేయటం ద్వారా లక్షల మంది కార్మికులకు ఉపాధి కల్పించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.సత్యనారాయణ అన్నారు. సంఘం గుంటూరు తూర్పు నగర కమిటీ సమావేశం మైలా ముత్యాలరావు అధ్యక్షతన పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ హామీ మేరకు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరారు. ఏప్రిల్ 24న భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని అఖిలభారత కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల పిలుపు మేరకు మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు ప్రసంగించారు. శంకర్ విలాస్ ఫ్లై ఓవర్ నిర్మాణానికి ముందే నగరంలో పెరిగిన ట్రాఫిక్ దృష్ట్యా ఆర్‌యూబీ నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి పి.దీవెనరావు, కోశాధికారి టీ శ్రీనివాసరావు, సభ్యులు పి.విమల్‌కుమార్, జె రాజు, చావలి.వెంకటేశ్వరరావు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి చెత్త సేకరణ నూరుశాతం జరగాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో ప్రతి రోజు ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరిగేలా ప్రజారోగ్య విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం కమిషనర్ కెవిపి కాలనీ, ఆర్.అగ్రహారం, శారదా కాలనీ ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.నూరుశాతం ఇంటింటి చెత్తసేకరణ చేయటం ద్వారా ద్వారా ప్రధాన ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్స్ లేకుండా చేయవచ్చన్నారు. డ్రైన్లు శుభ్రం చేయడం లేదని ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని, ఇన్స్పెక్టర్లు, ఎస్ఎస్ మధ్యాహ్నం సమయంలో కార్మికులు డ్రైన్లు శుభ్రం చేసేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, డిఈఈ మధుసూదన్, ఎస్ఎస్ ఐజాక్, టిపిఎస్ లు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల భిక్షాటన

17వ రోజుకు సమ్మె - పరిష్కారం అయ్యే వరకూ పోరాడతామని స్పష్టం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మున్సిపల్ కార్మికులుగా ఆరేళ్ల నుండి పని చేస్తున్న తకు సరిగా జీతాలివ్వకపోగా ఆ విషయం అడినవారిపై వివక్ష ఎందుకని మున్సిపల్ కార్మికులు వాపోతున్నారు. కడుపులు కాలుతున్న తమను ఆదుకోవాలని భిక్షాటన చేపట్టారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 17వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరంలో స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. యూనియన్ పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు సిలార్ మసూద్ మాట్లాడుతూ కుల, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన బాబూజగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో మున్సిపల్ కార్మికులు కూడా తమ వేతనాలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం పోరాడాలన్నారు. కార్మిక శాఖ మంత్రిగా ఆయన కార్మిక సంక్షేమ చట్టాలను తీసుకువస్తే నేటీ పాలకులు 4 లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మిక చట్టాలను యాజమాన్యాలకు తాకట్టుపెడుతున్నారని విమర్శించారు. 40 మంది కార్మికుల పేర్లు ఆప్కాస్‌లో నమోదైనా బదిలీ కార్మికులంటూ సగం నెల జీతమే ఇవ్వడం దారుణమన్నారు. మిగతా కార్మికులతో పాటు పిఎఫ్, ఇఎస్ఐ మినహాయిస్తున్నా వారితో పాటు వేతనాలు ఇవ్వడం లేదని తెలిపారు. పెరిగిన పట్టణ జనాభాకు అనుగుణంగా కార్మికులను పెంచాలని, కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని కోరారు. సమస్యలపై కలెక్టర్, ఎమ్మెల్యేకు విన్నవించినా నిర్లక్ష్యం చేస్తున్నారని, పరిష్కరించే వరకూ సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జీవరత్నం, వీరకుమార్, నరసింహారావు, కపారావు, సమాధానం, ఇంద్రయ్య, జె.శ్రీను, దేవదానం, వీరయ్య, రాజు, ఖాదర్ బాషా, సాంబయ్య, జగన్నాథం, సాల్మన్, నాగరాణి, మల్లేశ్వరి, వీరమ్మ, లత, నాగమణి, సెల్మి పాల్గొన్నారు.

సమ్మె శిబిరంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కార్మికులు కార్మిక సంఘాల నాయకులు

అకాల వర్షం-అపార నష్టం

(మొదటి పేజీ తరువాయి)

కురిసింది. రహదారులపై నీరు పారింది. పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. పెదనందిపాడు, కాకుమాను, పొన్నూరు తదితర మండలాల్లో జొన్న, మొక్కజొన్న తడిసిపోయాయని రైతులు వాపోతున్నారు. ఒకవైపు ఎండ తీవ్రత పెరుగుతుండగా మరో వైపు వర్షాలు కురవడం భిన్న వాతావరణంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. అకాల వర్షాల దాటికి మిర్చి రైతులు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. రబీ సీజన్‌లో రెండో పంటగా అపరాలు సాగు చేసిన రైతులు దిగాలుగా ఉన్నారు. మార్కెట్‌లో ధరలు తగ్గడంతో పాటు అకాల వర్షం వల్ల పంటలు నీటిపాలైతే తమ పరిస్థితి ఏమిటీ అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రబీలో గుంటూరు జిల్లాలో 1.84 లక్షల ఎకరాల్లో పంటలు వేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు 1.48 లక్షల ఎకరాల్లో రబీ పంటల సాగు జరిగింది. పల్నాడు జిల్లాలో 1.40 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు లక్షా 10 వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేశారు. కృష్ణా డెల్టా పరిధిలో వరి స్థానంలో రబీ సాగుకు ఎక్కువ మంది రైతులు జొన్న, మొక్కజొన్న,.మినుము, పెసరవైపునకు మొగ్గుచూపారు. రబీ సీజన్‌లో 2,500 ఎకరాల్లో వరి సాగు చేశారు. ఖరీఫ్‌లో వరి కోతల తరువాత రబీలో జొన్న సాగు ఈ ఏడాది 49 వేల ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు 26 వేల ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. మొక్కజొన్న 52 వేల ఎకరాలకు గాను 46 వేల ఎకరాలలో సాగు చేశారు. మినుము, పెసర, శనగ తదితర పంటలు 90 వేల ఎకరాల్లో వేస్తారని అంచనా ఉండగా 76 వేల ఎకరాల్లో సాగు చేశారు. పల్నాడు జిల్లాలో 10 వేల ఎకరాల్లో కంది సాగు చేయాల్సి ఉండగా కేవలం 5800 ఎకరాలు, 30 వేల ఎకరాల్లో శనగ సాగు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 17 వేల ఎకరాల్లో సాగు చేశారు. అలాగే పల్నాడు జిల్లాలో 60 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు కేవలం 30 వేల ఎకరాల్లో వరిసాగు జరిగింది. 21 వేల ఎకరాల్లో మొక్కజొన్న వేస్తారని భావించగా ఇప్పటి వరకు 25 వేల ఎకరాల్లో సాగు చేశారు. పొగాకు విస్తీర్ణం 4200 ఎకరాలకు గాను 14 వేల ఎకరాల్లో సాగు చేశారు. ఇతర పంటలు 9 వేల ఎకరాల్లో సాగు చేశారని అధికార వర్గాలు తెలిపాయి. పంటల విస్తీర్ణం ఇలా ఉండగా అకాల వర్షాలకు సంబంధించిన నష్టాలపై అధికారులు ఇంత వరకు ఎటువంటి అంచనాలు రూపొందించలేదు.

పసుపు క్వింటాళ్ రూ.15 వేలకు కొనాలి

(మొదటి పేజీ తరువాయి)

వాన రావడంతో ఇప్పుడు ఆ పంట దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఒకవైపున దుగ్గిరాల పసుపు యార్డులో పసుపు ధర పతనమైందని, గతంలో క్వింటాళ్ రూ.16 వేలకు కొనగా ఇప్పుడు రూ.9 వేలకే కొంటున్నారని తెలిపారు. వర్షంతో కళ్లాల్లోని పసుపు రంగు మారి, కటిక వచ్చే అవకాశం ఉందని, రైతుల్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, క్వింటాళ్ రూ.15 వేలకు కొనాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు ఎం.శ్రీనివాసరెడ్డి, నాయకులు డి.వెంకటరెడ్డి, బి.శివరామిరెడ్డి, బి.రామిరెడ్డి, గణేష్‌బాబు, ఎం.సోమేశ్వరరెడ్డి, ఎం.బాబు పాల్గొన్నారు.

అకాలవర్షంతో రైతులు ఉరుకులు, పరుగులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మండలంలో శనివారం సాయంత్రం కొన్ని గ్రామాల్లో కురిసిన ఒక మాదిరి, చిరుజల్లు అకాల వర్షం పొగాకు, మిర్చి రైతులను పరుగులు పెట్టించింది. మండలం లోని మిర్చి, పొగాకు రైతులు వాతావరణం దెబ్బకు ఎప్పుడు వర్షం పడుతొందో ఎప్పుడు ఎండ వస్తుందో తెలియక రెండు రోజుల నుంచి కంటి మీద కూనుకు లేకుండా పోయింది. మండల పరిధిలో ఉన్న మురికిపూడి, కావూరు, గోవిందపురం,గణపవరం లాంటి గ్రామాల లో కొద్దిపాటిగ, కొన్ని గ్రామాలలో చిరు జల్లు లు కురుశాయి. కొన్ని గ్రామాల్లో వర్షం లేదు. అదే వర్షం ఇంకా పడితే చివరి వలపు పొగాకు జిగురు పోయి నల్లగా మారే అవకాశం ఉంటుందని పొగాకు రైతులు అంటున్నా రు. మిర్చి చివరి కొత చేలల్లో ఉన్నందున ఈ వర్షం ఇంతటితో ఆగితే పర్వలేదని, ఇంకా పడితే మాత్రం షుమారుగా అర క్వింటా దాకా తోడాలు ఉడి పోవటం, రంగు మారి తాలు కాయలుగా మారే అవకాశ ముం టుందని రైతులు తెలుపుతున్నారు.

ప్రకటన.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు : చిలకలూరిపేట

ఐ.ఏ.నెం.2205/2024 ఇన్ ఓ.యస్.నెం.199/2024

బిట్వీన్ :-

బైరా శ్రీనివాసరావు తండ్రి సాంబయ్య, హిందూ, వయస్సు 45 సం॥లు, నివాసం: పురుషోత్తమపట్నం, రిపేట పట్టణము మరియు మండలం, పల్నాడు జిల్లా.

...... పిటీషనర్ / వాది

ఎదిరి

రాళ్ళ శ్రీనివాసబాబు తండ్రి పేరు తెలియదు, హిందూ, వయస్సు 55 సం॥లు, విశ్రాంత సీనియర్ అసిస్టెంట్, సత్తెనపల్లి మునిసిపాలిటి, సత్తెనపల్లి పట్టణము మరియు మండలము, గుంటూరు జిల్లా.

.... రెస్పాండెంట్/ ప్రతివాది

పై నెంబరు గల దావాలో ప్రతివాది అయిన మీకు గౌరవ కోర్టు నుండి దావా సమన్లు ఎన్ని పర్యాయములు పంపిననూ బుద్ధిపూర్వకముగానే మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు, అదే విధంగా సదరు దావాలోని ఐ.ఏ.నెం.2205/ 2024రు నందు కూడా రెస్పాండెంట్ అయిన మీకు గౌరవకోర్టు నుండి ఎన్ని పర్యాయములు ఐ.ఏ. నోటీసులు పంపిననూ మీరు బుద్ధిపూర్వకముగానే తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. అందువలన సదరు దావా మరియు ఐ.ఏ.నెం.2205/2024 ది.21-04-2025న వాయిదా అయి ఉన్నదని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియపరచడమైనది. సదరు వాయిదా రోజున అనగా ది.21-04-2025న ఉదయం 10.30 గం.లకు గౌరవ కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరై సదరు దావాలోనూ మరియు ఐ.ఏ.నెం.2205/2024 నందు మీకుగల ఆక్షేపణలను తెలియపరచవలయును, లేనియెడల సదరు దావా మరియు ఐ.ఏ.నెం.2205/2024ను మీ వరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

వాయిదా తేది : 21-04-2025

ఇట్లు
పోతుల వెంకటేశ్వరరావు (వెంకట్)
వాది తరవు అడ్వకేట్,
చిలకలూరిపేట,
సెల్ నెం. 9440207917

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT :: ONGOLE
A.R.C. No.50 /2019

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Chirala Branch,
Rep. By it's Asst Divisional Manager,
...Disputant
And
Bontha Subba Rao, & Others
...Opponents

Notice to Opponents 1 to 5

1.Bonta Subba Rao, S/o Sambaiah, Aged About: 50 Years, Occ: Panchayat Secratory, R/O: Auto Nagar, Sri Venkateswara Nagar, Epurupalem, Chirala, Prakasam (Dist).
(Opponent-1)

2.Padyala Arunendra Venkata Krishna Rao, S/o Veerla Venkataiah, Aged About: 34 Years, Occ: Asst Proffessar Bapatla Eng College R/o: D.No:19-15-317/91,11th Line I.p.d Colony Sangadigunta Guntur (Dist).
(Opponent-2)

3.Katta Satyanarayana , S/o Venkates warlu, Aged About: 50 Years, Occ: Hostel Welfare Officer SW Boys Hostel Pedapalem R/o: D.No: 10-32-14 Amara vathi Plots,Chenchupeta Tenail Nelapadu Guntur (Dist).
(Opponent-3)

4.Shaik Moulali, S/o Subhani Aged About: 55 Years, Occ:Agri,Extn,Officer,Post Harvest Technolog Cente Agricultural College Compus Bapatla R/o: D.No: 19-03-76/5,26th Ward, Akkala Van Veedhi Bapatla Guntur (Dist).
(Opponent-4)

5.Tadikonda Veeranjaneyulu, S/o Koteswara Rao Aged About: 34 Years, Occ:Sr Asst P.H.C,Cherukuru R/o: D.No: 7-210,Near N.B.Z.P.H.School Chandole Pittalavani Palem, Sangupalem Guntur (Dist).
(Opponent-5)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar Chits ordered notice to all of you and posted the case to 16-04-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Ongole on 16-04-2025 at 10-30 A.M. in person , failing which the matter will be decided in your absence.

(By order of the Honorable Deputy Registrar)

Hearing Date: 16-04-2025

M/S KAPIL CHITS KOSTA PVT LTD,
Rep. Asst Divisional Manager.

విజయపురి కాలనీలో మహిళపై దాడి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక విజయపురికాలనీలో సాయికృష్ణ అపార్టుమెంట్స్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న గారపాటి అంజయ్య భార్య సీతమ్మపై శుక్రవారం కొంత మంది దాడిచేసి కొట్టారని రజక చైతన్య వేదిక సంఘం రాష్ట్ర నాయకులు మాదేపల్లి దుర్గారావు, రజకజన సేవా సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు రజక ఆరో పించారు. పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సీతమ్మ కాళ్లపై కర్రలతో కొట్టడం వల్ల తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. రజకులపై దాడులు నియంత్రించాలని కోరారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటయిన వల్లూరి శ్రీనివాసరావు S/o అమ్మయ్య, R/o 27-79/1, పి.సి.కాలనీ, కొలకలూరు, గుంటూరుజిల్లా వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా షెడ్యూలాస్థి కొమ్మనబోయిన రవణమ్మ, W/o సాంబయ్య గారికి వారి భర్తగారు వ్రాసిన అన్‌రిజిస్టర్డు వీలునామా తేది. 20-04-2008 ద్వారా వారి మరణానంతరము సంక్రమించినదనియు, దరిమిలా ఆమె సదరాస్థిని కొమ్మనబోయిన నాగ ఆంజనేయులుకు దస్తావేజు నెం.807/2011, కొమ్మన బోయిన శ్రీనివాసరావుకు దస్తావేజు నం: 806/2011 ద్వారా దఖలు పరచినదనియూ దరిమిలా వారిరువురూ కలిసి వల్లూరు లక్ష్మీనారాయణ, S/o సాంబయ్య గారికి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజునెం. 893/2015 ద్వారా విక్రయించినారని, దరిమిలా సదరు లక్ష్మీనారాయణ షెడ్యూలాస్థిని నల్లూరి శ్రీనివాసరావు S/o ధర్మయ్య గారికి రిజిస్టర్డు విక్రయ దస్తావేజునం: 1230/2016 తేది 16.05.2016న విక్రయించినారు. సదరాస్థిని నల్లూరి శ్రీనివాసరావు గారి దగ్గరనుండి నాక్లయింటు వల్లూరి శ్రీనివాసరావు S/o అమ్మయ్య దిగువ షెడ్యూలు ఆస్తిని కొని సదరు ఆస్తిని ఎ.యు.స్మాల్ ఫినాన్స్ బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచి నందు రుణము పొందుచున్నారు. కావున షెడ్యూలాస్థికి సంబంధించి ఎవరికైననూ ఇకఎట్టి అభ్యంతరములైననూ ఉన్నయెడల క్రింది తెలిపిన అడ్రసుకు 7 రోజులలోగా సంప్రదించ గలరు. గడువులోగా ఎట్టి అభ్యంతరములు రానియెడల సదరాస్థిని నిష్పేచీ ఆస్థిగా భావించి నాక్లయింటు ఎ.యు.స్మాల్ ఫినాన్స్ బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచి నందు తనఖా పెట్టుకొనెదరు. గడువు దాటిన పిమ్మట వచ్చు ఎట్టి అభ్యంతరములైననూ మాక్లయింటు ను బంధింపజాలవు.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, దుగ్గిరాల సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా హాఫ్‌పేట గ్రామ పంచాయతీ ఏరియాకు చెందిన కొలకలూరు గ్రామ D.No. 1329-2A3, 1329-5C ర్లు, దాఖలా హాఫ్‌పేట గ్రామ డోర్ నెం. 2-114 రకు ఉత్తరపు వైపునగల ఖాళీ స్థలమునకు హద్దులు. తూర్పు: పంచాయితీ బజారు దక్షిణం: నల్లూరి శివరామకృష్ణ గారి ఆస్తి. పడమర: పంద్రక శివయ్యగారి ఆస్తి. ఉత్తరం: నా తాలూకూ (నల్లూరు శ్రీనివాసరావు) నిల్వ ఆస్తి. ఈ హద్దుల మధ్యస్థమైన చ.గ. 145.2 లు లేక చ.మీ. 121.80ర్లు ఖాళీ నివేశన స్థలమున్నూ షెడ్యూలు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా

కోట నాగవీరాంజనేయులు, అడ్వకేట్,
డోర్ నెం. 5-6-1, దుర్గాస్టూడియో పైన,
గవర్నమెంట్ ఆసుపత్రి ఎదురు,
పల్నాడు రోడ్డు, పల్నాడుజిల్లా.
సెల్ : 9492988811.

వారధిపై ప్రమాదం - తప్పిన ముప్పు

ప్రజాశక్తి- తాడేపల్లి

కనకదుర్గ వారిపై శనివారం తెల్లవారుజామున టాటా ఏస్ వాహనాన్ని వెనుక నుండి ఆర్టిసి బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో టాటా ఏస్ వాహనం పూర్తిగా నుజ్జు నుజ్జు అయిపోయింది. బస్సు ముందు భాగం దెబ్బ తింది. వారధిపై రైలింగ్ కూలి పోయింది. బస్సు గోడను ఢీకొని ఆగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. లేదంటే బస్సు వారిధి పైనుండి 40 అడుగులు కిందకు కృష్ణ నదిలో పడిపోయి పెద్ద ఎత్తున ప్రాణం జరిగి ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నాలుగు ఎకరాల గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి- తాడేపల్లి

కాలిబూడిదైన గడ్డివాము

ఉండవల్లిలోని మథసాని సుబ్బారావుకి చెందిన నాలుగు ఎకరాల గడ్డివామి శనివారం అగ్నికి ఆహుతి అయింది. ప్రమాదం ఎలా జరిగింది అనేది తెలియ రాలేదు. ఈ ప్రమాదంలో 60 వేల రూపాయలు ఆస్తి నష్టం సంభవిం చిందని బాధితుడు వాపోయాడు. మంగళగిరి నుండి అగ్నిమాపక శకటాలు వచ్చి మంటలను అదుపు చేశాయి. ప్రభుత్వం తనను ఆదుకోవాలని సుబ్బారావు కోరుతున్నాడు.

పురుగుమందు తాగి వ్యక్తి మృతి

ప్రజాశక్తి,పెదనందిపాడు:

మృతి చెందిన దాసు

మండలంలోని వర గాని గ్రామానికి చెందిన ఆరుమళ్ళ దాసు (55) పది సంవత్సరాలుగా పెద నంది పాడు, వరగాని, నాగుల పాడు పంచాయతీ పరిధి లోని కరెంటు పనులు చేస్తూ ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా కొన సాగుతున్నారు. శనివారం ఉదయం 9 గంటల సమ యంలో ఇంట్లో నుంచి బయటకు వెళ్ళాడని, అనంతరం కుటుంబ సభ్యులు ఫోన్ చేస్తే పని చేయలేదు. అను మానం వచ్చిన కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. వరగానిలోని కొల్లా వారి చెరువు వద్ద వ్యక్తి పురుగు ముందు సేవించి పడి ఉన్నారన్న సమాచారం అందుకున్న ఎస్సై మధు పవన్ సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేశారు. మృతి చెందిన వ్యక్తి ఆరుమళ్ల దాసుగా గుర్తిం చారు. కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిన ఘటనలో వ్యక్తికి గాయాలైన సంఘటన మాచర్ల మండలం భైరవునిపాడు శనివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ..సుబ్బారెడ్డి పాలెం గ్రామానికి చెందిన సూదిబోయిన నరసింహారావు (32) మాచర్ల నుండి సుబ్బారెడ్డి పాలెం వెళు ండగా భైరవుని పాడు సమీపంలో గుర్తు తెలియవాహన ఢీకొని తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు 108 సమాచారం అందించగా క్షతగాత్రున్ని మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించి నరసరావుపేటకు రిఫర్ చేశారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వార్షికోత్సవంలో పాల్గొన్న నగర కమిషనర్, తదితరులు

మాదాపూర్ శ్రీచైతన్య కో ఐపిఎల్ స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక రింగురోడ్డులోని మాదాపూర్ శ్రీచైతన్య కో-ఐపిఎల్ స్కూల్ ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివా సులు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు మంచి ప్రవర్తన కలిగి, సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. అనం తరం క్రీడలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో స్కూల్ ఎగ్జిక్యూటివ్ ఎజిఎం ఇ.దుర్గాప్రసాద్, డీన్ శివకుమార్, ప్రిన్సిపాల్స్, ఇన్‌చార్జిలు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

శ్రీ త్రికోటేశ్వరస్వామివారి దేవస్థానం, కోటప్పకొండ క్షేత్రము

నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా.

బహిరంగవేలం మరియు టెండర్ ప్రకటన

పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, కోటప్పకొండ క్షేత్రములో వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి దేవస్థానమునకు సంబంధించి 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు వివిధ ఐటములకు హక్కులు పొందుటకుగాను బహిరంగవేలం మరియు టెండర్ ద్వారా ది 16-04-2025 బుధవారము ఉదయం గం॥ 10.00 లకు కొండ క్రింద దేవస్థానం కార్యాలయము వద్ద డిపార్టుమెంటు అధికారుల సమక్షమున బహిరంగవేలం మరియు టెండర్ నిర్వహించబడును.

ఇతర వివరములకు మరియు షరతులకు దేవస్థానము కార్యాలయము పనివేళలలో సంప్రదించగలరు.

కోటప్పకొండ క్షేత్రము	**వ్యవస్థాపక ధర్మకర్త**	**సహాయ కమీషనరు మరియు**
ది 05-04-2025		**కార్యనిర్వహణాధికారి**

ప్రకటన

మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఓ.యస్. నెం. 557/2022

బిట్వీన్:

బోయిన నాగలక్ష్మి ...వాది

వర్సెస్

తూనుగుంట్ల ప్రసాద్ ... ప్రతివాది

టు,

ప్రతివాది : తూనుగుంట్ల ప్రసాద్, తండ్రి :సుబ్రహ్మణ్యం, వేమువారిపాడు గ్రామం, ఫిరంగిపురం మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు దావాలో మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది. 9-4-2025వ తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున వాయిదాతేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేక వకీలు ద్వారా గానీ హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనిచో మీ పై పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 9-4-2025

సత్తెనపల్లి.

ది.3-4-2025

సింధుకూరి శ్రీనివాసరావు,
న్యాయవాది, నరసరావుపేట.
సెల్ : 94402 19852.

ప్రకటన

మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఓ.యస్. నెం. 536/2022

బిట్వీన్:

చట్టు సాంబయ్య ...వాది

వర్సెస్

కొజ్జా దిబ్బయ్య ... ప్రతివాది

టు,

ప్రతివాది : కొజ్జా దిబ్బయ్య, తండ్రి : నాగయ్య, గుడిపూడి గ్రామం, సత్తెనపల్లి మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది. 9-4-2025వ తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున వాయిదాతేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేక వకీలు ద్వారా గానీ హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనిచో మీ పై పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 9-4-2025

సత్తెనపల్లి.

ది.3-4-2025

చిట్టా విజయభాస్కరరెడ్డి,
వాది తరపు న్యాయవాది, సత్తెనపల్లి.
సెల్ : 9440226993.

తాడేపల్లిలో సిఐటియు ధర్నా

ఆప్కాస్‌లోనే కొనసాగించాలని ధర్నా

ప్రజాశక్తి- తాడేపల్లి : మున్సిపల్ కార్మికులను అప్కాసులోనే కొనసాగించాలని సిఐటియు ఆధ్వర్యంలో తాడేపల్లి మున్సిపల్ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆప్కాసే ముద్దు, ప్రైవేటు ఏజెన్సీలు వద్దు అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రతిపక్షంలో ఉండగా మున్సిపల్ కార్మికులకు అండగా ఉంటామని చెప్పిన టిడిపి నేడు తన అనుయా యులకు, మున్సిపల్ కార్మికులను ప్రైవేటు ఏజెన్సీల పేరుతో అప్పగించడానికి పూనుకుందని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు వేముల దుర్గారావు విమర్శించారు. ప్రభుత్వ విధానాల్లో మార్పు రాకపోతే మే నెలలో సమ్మెకు వెళ్లబోతున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు. వనమా సతీష్, వెంగమ్మ, కామాక్షి, లక్ష్మీ, సీమోన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : ఆప్కాస్‌ను కొనసాగించాలని కోరుతూ కార్పోరేషన్ పరిధిలోని ఎర్రబాలెంలో శనివారం పని విరామ సమయంలో మున్సిపల్ కార్మికులు నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్‌ను కొనసాగించాలని రాజధాని ప్రాంత మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎం రవి డిమాండ్ చేశారు. శనివారం ఎంటిఎంసీ పరిధిలోని ఎర్రబాలెంలో పని విరామ సమయంలో జరిగిన మున్సిపల్ కార్మికుల నిరసన కార్యక్రమంలో రవి పాల్గొని మాట్లాడుతూ ఆప్కాస్‌ను రద్దు చేసి ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించే ప్రయత్నాలను ప్రభుత్వం మానుకోవాలని కోరారు. మున్సిపల్ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను ప్రభుత్వం కాల రాసేందుకు ప్రయత్నిస్తే ఆందోళన బాట పడతామని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి.ఆదిలక్ష్మి కే.కోటేశ్వరి ఎం.పార్వతి ఎన్ దివ్య ఏడుకొండలు అంకమ్మరావు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మంగళగిరిలో కార్మికుల నిరసన

బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

ట్రోఫీని అందుకుంటున్న విజేత జట్టు

పోలీసులు వర్సెస్ లాయర్ల క్రికెట్ మ్యాచ్

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు, సబ్ డివిజన్ పోలీసులకు మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌ను శనివారం నిర్వహించారు. సత్తెనపల్లి శరభయ్య హైస్కూల్ క్రీడా మైదానంలో మ్యాచ్‌ను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ క్రికెట్ ఆడి ప్రారంభించారు. న్యాయవాదులపై సబ్ డివిజన్ పోలీసుల జట్టు విజయం సాధించింది. విజేతలకు సివియర్ సివిల్ జడ్జి వి.విజయకుమార్‌రెడ్డి, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ గౌస్, డీఎస్పీ హనుమంతరావు ట్రోఫీని అందచేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్, కార్యదర్శి జానీభాజావలీ, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ ఎంవీ చలపతిరావు, పట్టణ సిఐ బ్రహ్మయ్య న్యాయవాదులు, పోలీసులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి

600 మందికి ఉచిత వైద్యసేవలు

ప్రజాశక్తి - నకరికల్లు

గజ్జల నారాయణమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుండ్లపల్లిలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వైసిపి సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి హాజరయ్యారు. 600 మందికి బిపి, షుగరు, ఎముకలకు సంబంధించిన వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పి.శివారెడ్డి, బి.రాఘవరెడ్డి, ఎం.ప్రవీణ్ కుమార్‌రెడ్డి, దూదేకుల హుస్సేన్ బి భాష, ఎంపీటీసీలు అబ్దుల్, ఖాసిం, మాజీ సర్పంచ్ కె.ప్రసాద్, పాపిరెడ్డి, కృష్ణారెడ్డి, కరీముల్లా, నన్నేసా, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకించాలి : వైసిపి

ప్రజాశక్తి - క్రోసూరు

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని అందరూ పార్టీలకతీతంగాఇ వ్యతిరేకించాలని వైసిపి ముస్లిమ్ మైనార్టీ విభాగం నాయకులు షేక్ ముస్తాఫా కోరారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో శనివారం క్రోసూరు జెడ్పీటీసీ షేక్ జమీలాగఫూర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మత పెద్ద జమాలుద్దీన్ మాట్లాడుతూ భారతదేశంలో తరతరాల నుండి మత పరమైన అవసరాల కోసం, పేద ముస్లిము అవసరాల కోసం దానంగా వచ్చిన ఆస్తులకు బిజెపి రక్షణ లేకుండా చేస్తోందన్నారు. కమాల్బాషా మాట్లాడుతూ టిడిపి ముస్లిములను ఓటు బ్యాంకుగానే చూస్తోందన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ 118వ జయంతి సందర్భంగా పల్నాడు జిల్లా వ్యాప్తంగా నివాళులర్పించారు. ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలేయగా, పలు దళిత, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు పలుచోట్ల జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలేసి దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఇందులో భాగంగా నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులోని బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో కలిసి పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పూలమాలలేశారు. ర్యాలీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కె.శ్రీనివాసరావు నివాళులర్పించగా టిడిపి జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ నివాళులర్పించారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.కోటేశ్వరరావు, రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ డైరెక్టర్ సాతులూరి కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి, టౌన్, రూరల్

దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లిలోని అమరావతి బస్టాండ్ వద్ద విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలేసి కేక్ కట్ చేశారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిత్రపటానికి అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ పూలమాలలేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి నియోజకవర్గ సమన్వయకర్త చుక్క చంద్రపాల్ తదితరులు పూలమాలలేసి మాట్లాడారు. కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో సేవలందించారని చెప్పారు. అనంతరం అమరావతి బస్టాండ్ వద్ద పేదలకు అల్పాహారం అందించారు. వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి హాజరై మాట్లాడారు. అమరావతి బస్టాండ్ వద్ద ఉన్న విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి పూలమాలలేశారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పూలమాలలేశారు. హరిత విప్లవం, భారత వ్యవసాయరంగ ఆధునికీకరణలో బాబూజగ్జీవన్‌రామ్ పాత్ర ఎంతో ఉందన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద విగ్రహానికి వివిధ సంఘాల నాయకులు పూలమాలలేశారు. 1935లో ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారని నాయకులు గుర్తు చేశారు.

ప్రజాశక్తి - వెల్దుర్తి

బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి స్థానిక తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పూలమాలలేశారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

స్థానిక ఆనందపేటలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. అనంతరం కేకను కట్ చేశారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఎమ్మార్పీఎస్ నాయకుడు ఊరే మార్క్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. టిడిపి నాయకులు డాక్టర్ ఎస్.బసివిరెడ్డి మాట్లాడారు.

ప్రజాశక్తి - బెల్లంకొండ

స్థానిక గురుకుల పాఠశాలలో బాబూజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి డాక్టర్ ఆర్.శ్రీనివాస్ పూలమాలలేసి మట్లాడారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడని చెప్పారు. ప్రిన్సిపాల్ పెదబాబు మాట్లాడారు.

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని వైసిపి కార్యాలయం వద్ద జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామాకృష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి, దళిత బహుజన భీమ్ సేన ఆధ్వర్యంలో మెయిన్ రోడ్‌లోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలేశారు.

ప్రజాశక్తి - వినుకొండ

మున్సిపల్ కార్యాలయం వద్ద విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పూలమాలలేశారు.

ప్రజాశక్తి-ఈపూరు

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : పోలీస్ స్టేషన్ సెంటర్ వద్దగల విగ్రహానికి పలు రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలేశారు. టిడిపి కార్యాలయంలో చిత్రపటానికి కూటమి పార్టీల నాయకులు, వైసిపి కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు.

చైతన్య మాదిగ శక్తి ఆధ్వర్యంలో రక్తదానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బాబూజగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం చైతన్య మాదిగ శక్తి సహకారంతో రక్త దాన శిబిరం ఏర్పాటు చేయగా శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రారంభించి మాట్లాడారు. చైతన్య మాదిగశక్తి అధ్యక్షులు కుంపటి రవి సహకారంతో శిబిరం ఏర్పాటు అభినందనీయమన్నారు. అంటే ప్రాణదానం చేయడమే అన్నారు. రెడ్‌క్రాస్ పల్నాడు జిల్లా చైర్మన్ డాక్టర్ కంజుల జగన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో ఎనలేని సేవలు అందించారన్నారు. ప్రజా సంఘ నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యార్థి సంఘం నాయకులు రక్త దానం చేయాలని కోరారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ పివిఎం.శరత్‌బాబు, కోశాధికారి మురళీకృష్ణ, మేనేజింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాస గుప్తా, బత్తుల మురళి, డాక్టర్ రెహమతుల్లా, బ్లడ్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ మురళీధర్, ఏరియా హాస్పిటల్స్ సూపరింటెంట్ డాక్టర్ సురేష్, ఆర్ఎంఒ ఏడుకొండల, డాక్టర్ దయానిధి, డాక్టర్ కంకణంపాటి భారతి పాల్గొన్నారు.

బాబూజగ్జీవన్‌రామ్ నుండి స్ఫూర్తిని పొందాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి - అమరావతి

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని స్థానిక సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. కెవిపిఎస్ మండల కార్యదర్శి కె.ఏషియా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. దళిత వర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా సామాజికంగా ఆత్మ గౌరవంతో జీవించినాడే సమానత్వం సాధ్యామవుతుందని చెప్పారు. ప్రసాద్ మాట్లాడుతూ ఉప ప్రధానిగా, కార్మిక మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నతమైన పదవులు అధిష్ఠించి ఈ దేశానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. నేడు యువత విద్య అభ్యసించి సన్మార్గంలో నడవాలని, బాబూజగ్జీవన్‌రామ్ స్ఫూర్తిని అలవర్చుకోవాలని చెప్పారు. తాలూక బాబూజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎలక్ట్రికల్ రిటైర్మెంట్ విశ్రాంతి ఉద్యోగులు తోకల సూరిబాబు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. సిహెచ్ మురహరి, ఎడ్లూరి దాసు, కె.డానియల్, బి.సూరిబాబు, వెంకటేశ్వరరావు, ఎస్‌కె.రఫీ, ఎస్‌డి మోహిదీన్, జి.నతీష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక నరసరావుపేట రోడ్‌లోని బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహానికి కెవిపిఎస్, సిపిఎం నాయకులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కెవిపిఎస్ నాయకులు గూడూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించి ఉప ప్రధానిగా, అనేక శాఖలకు మంత్రిగా సేవలందించడం తోపాటు ఉత్తమ పార్లమెంటేరియన్‌గా బాబూజగ్జీవన్‌రామ్ గుర్తింపు పొందారని చెప్పారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు నాగేంద్రుడు మాస్తారు, సిపిఎం నాయకులు వెంకటప్పయ్య, అంజయ్య, తిరుమల లక్ష్మి, రంజాన్ బి, శ్యామ్ బాబు పాల్గొన్నారు.

మంగళగిరిలో సిపిఎం, కెవిపిఎస్ నివాళి

మతోన్మాదుల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

ప్రజాశక్తి - మంగళగిరి

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం మతోన్మాద విధానాలను అవలంబిస్తూ, రాజ్యాంగాన్ని మార్చేందుకు పనిచేస్తుందని సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు విమర్శిం చారు. బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా శనివారం మంగళగిరి సిపిఎం పట్టణ కమిటీ, కెవిపిఎస్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ సెంటర్లో గల జగజ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ స్వాతంత్ర ఉద్యమంలోనూ, కేంద్ర మంత్రిగా పనిచేశారని అన్నారు. కేంద్ర మంత్రి, ఉప ప్రధానిగా పనిచేసి దళిత, బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి అనేక చట్టాలు తీసుకు రావడం జరిగిందని అన్నారు. ఆనాడు చేసిన చట్టాలు ప్రస్తుతం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తిరగరాస్తూ వారి హక్కులను కాల రాస్తుందని విమర్శించారు. భారత రాజ్యాం గాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్, సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ, కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి వై కమలాకర్, ఎస్ కోటేశ్వరరావు, బి స్వామినాథ్, కే బుజ్జి బాబు, ఎం బాలాజీ, జి నాగరాజు, కె రాజు మోహన్, గాలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ సేవలు స్ఫూర్తిదాయకం

జయంతి సభలో ఇన్‌ఛార్జి కలెక్టర్, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-గుంటూరు

సామాజిక న్యాయం అనే సిద్ధంతాన్ని బలంగా ప్రజల్లో తీసుకొని వెళ్ళిన మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ అన్నారు. సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి శనివారం వెంకటేశ్వరా విజ్ఞాన మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ అధ్యక్షత వహించగా, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఇన్‌చార్జి కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, నగర ఇన్‌చార్జి మేయర్ షేక్.సజీల పాల్గొన్నారు. ముందుగా బాబు జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భార్గవ్‌తేజ మాట్లాడుతూ బీహార్‌లోని మారుమూల గ్రామంలో పుట్టి ఉపప్రధాని స్థాయికి ఎదిగి చరిత్ర సృష్టించారని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 40 ఏళ్లపాటు ఆహార శాఖ మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా, రైల్వే శాఖ మంత్రిగా పలు ఇతర క్యాబినెట్ హోదాలలో పనిచేసి, ఆ పదవులకే వన్నెతెచ్చారన్నారు. సామాజిక న్యాయం రాజ్యాంగానికి ఒక మూల స్తంభం లాంటిదని, సామాజిక న్యాయ సిద్ధంతాన్ని బలంగా ముందుకు తీసుకువెళ్లారన్నారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ దళితజాతి అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, వారి అడుగు జాడల్లోనే కూటమి ప్రభుత్వం నడుస్తుందని వెల్లడించారు. ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ గాంధీ ఆశయాలను పుణికి పుచ్చుకున్న మహనీయుడు జగ్జీవన్‌రామ్ అని అన్నారు. సభలో వివిధ దళిత సంఘాల నాయకులు ప్రసంగించారు. సభకు ముందుగా మార్కెట్ సెంటర్లో ఏర్పాటు చేసిన జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఇంచార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, ఇతర ఎమ్మెల్యేలు, అధికారులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ప్రజాశక్తి-గుంటూరు : అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ ఆదర్శనీయులని నగరపాలక సంస్థ ఇంచార్జి మేయర్ షేక్ సజిలా, కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం అన్నారు. జగ్జీవన్‌రామ్ 118వ జయంతి సందర్భంగా జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో ఆయన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంహెచ్ఓ డాక్టర్ అమతం, మేనేజర్ బాలాజి బాష, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్, ఎమ్మెల్యేలు

ఫోన్ వినియోగం కంటే పుస్తక పఠనానికి ప్రాధాన్యమివ్వండి

ఎపి రోడ్ సేఫ్టీ డిఐజి సిహెచ్ విజయరావు - జిల్లాలో ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

క్రమశిక్షణ, అనుకున్న లక్ష్య సాధనలో బాబూ జగ్జీవన్‌రామ్‌ను యువత, విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఏపీ రోడ్ సేఫ్టీ విభాగ డీఐజీ సీహెచ్ విజయారావు అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ బాబూ జగ్జీవన్‌రామ్ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. డీఐజీ విజయారావు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనందరం నిర్వహించిన సదస్సులో ఆయన ప్రసంగిస్తూ జగ్జీవన్‌రామ్ చిన్ననాటి నుంచే అంకితభావంతో నిర్ధిష్టమైన ప్రణాళికలు రూపొందించుకుని వాటి పరిపూర్ణంగా సాధించారన్నారు. పఠనం ద్వారా విజ్ఞానం పెంపొందు తుందనే దానికి బాబూ జగ్జీవన్‌రామ్ నిదర్శనమన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల ఫోన్, ఇంటర్నెట్ వంటి వాటిని యువత అధికంగా ఉపయోగిస్తున్నారని కానీ వాటితోపాటు నేరుగా పుస్తకాలు చదవడం ద్వారానే అధిక ప్రయోజనం కలుగుతుందన్నారు. వీసీ ఆచార్య కె గంగాధరరావు ప్రసంగిస్తూ బాబూ జగ్జీవన్‌రామ్ చేపట్టిన సంస్కరణల ఫలాలు నేటికీ మనం అనుభవిస్తున్నామన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలం మాట్లాడుతూ ఏఎన్‌యూలోని జగ్జీవన్‌రామ్, గాంధీ, అంబేడ్కర్, ఫూలే అధ్యయన కేంద్రాలు దానికోసం ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. బాబూ జగ్జీవన్‌రామ్ అధ్యయనకేంద్రం డైరెక్టర్ ఆచార్య పీజే రత్నాకర్ మాట్లాడుతూ విద్యార్థిగా, సామాజిక ఉద్యమాల నాయకుడిగా, రాజకీయ నేతగా, ప్రజాప్రతినిధిగా జగ్జీవన్ రామ్ విలక్షణమైన ప్రతిభను కనబరిచారన్నారు. కార్యక్రమంలో ఆచార్య వై అశోక్‌కుమార్, ఆచార్య ఎం త్రిమూర్తిరావు, ఆచార్య పి బ్రహ్మాజీరావు తదితరులు పాల్గొన్నారు.

కొలకలూరులో

ప్రజాశక్తి తెనాలి: స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ బి శేషన్న నివాళు లర్పించారు. స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ మార్కెట్ ఆవరణలో టిడిపి రాష్ట్ర నాయకులు సుద్దపల్లి నాగరాజు ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కత్తెర సురేష్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు తదితరులు నివాళులర్పించారు. అనంతరం నాగరాజు ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. వైసిపి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆధ్వర్యంలో ఐతానగర్లోని జగజ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించారు. జగజ్జీవన్ రామ్ జయంతి సభను రూరల్ గ్రామం కొలకలూరులో జగ్జీవన్ రామ్ రీడింగ్ రూమ్‌లో ఆది జాంభవ దళిత ఉద్యోగుల సేవా సంఘం (డెస్క్) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి డెస్క్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ పి జె రత్నాకర్, ఉన్నం యెహెస్కేల్ నివాళులర్పించారు. బిజేఆర్ కమిటీ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో నివాళులర్పించారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా తుళ్లూరు, పెదపరిమి, మల్కాపురం తదితర గ్రామాల్లో నివాళులర్పించారు. జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూల మాలలు మాజీ ఎంపిటిసి దావులూరి పోతురాజు, గుండి మెడ సాంబశివరావు, టిడిపి నాయకులు తదితరులు నివాళులర్పించారు.

ప్రజాశక్తి - చేబ్రోలు : చేబ్రోలులో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహం వద్ద ఎంఈఎఫ్ నాయకులు కాకుమాను ఎర్రబాబు ఆధ్వర్యంలో వేసవి చలివేంద్రాన్ని ప్రారంభించారు. నివాళులర్పించిన వారిలో సినీ దర్శకులు దిలీప్‌రాజా, టిడిపి నాయకులు కూచిపూడి రవిశేఖర్ తదితరులున్నారు.



మంగళగిరిలో

ప్రజాశక్తి మంగళగిరి : జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మంగళగిరి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కార్యాలయంలో శనివారం జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి వైఎస్ఆర్సిపి మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావు, వైయస్సార్సీపి మగళగిరి పట్టణ అధ్యక్షులు ఏ రాజేష్, వ తదితరులు పాల్గొన్నారు. టిడిపి ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ సెంటర్లో గల జగజ్జీవన్ రామ్ విగ్రహానికి టిడిపి నాయకులు వేముల మైనర్ బాబు, వై భాగ్య రావు, గోవాడ దుర్గారావు, జే బాలకృష్ణ తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు. మంగళగిరి తాడేపల్లి నగరపాల సంస్థ కమిషనర్ ఎస్ ఆలిం భాష, దళిత సంఘాల నాయకులు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్ : మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామం టిడిపి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహి ంచారు. డాక్టర్ బాబు జగజ్జీ వన్ రామ్ విగ్రహా నికి టిడిపి గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, టిడిపి సీని యర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన రావు, ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుంచనపల్లి లో గ్రామ టీడీపీ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ,జనసేన గ్రామ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వర రావు, మేకల రాజా తదితరులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లర్పించారు.

వడ్డేశ్వరంలో

కుంచనపల్లిలో

సుభానికి పురస్కారం అందజేస్తున్న పెనుగొండ లక్ష్మీనారాయణ, సాహితీవేత్తలు

ఎస్ఎం సుభానీకి ఉగాది పురస్కారం

ప్రజాశక్తి-గుంటూరు

పొత్తూరులో సాహితీ కిరణం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సాహితీ కార్యక్రమంలో కవి, రచయిత ఎంఎస్ సుభానీకి అరసం జాతీయ అధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ చేతులమీదుగా ఉగాది పురస్కారం అందుకున్నారు. తూములూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెనుగొండ లక్ష్మీనారాయణ, సాహితీ కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, ప్రముఖ సాహితీ వేత్తలు డాక్టర్ పి.వి.సుబ్బారావు, డాక్టర్ రమణ యశస్వి, డాక్టర సప్పా దుర్గాప్రసాద్, విడుదల సాంబశివరావు, పెద్దూరి వెంకటదాసు, నేటినిజం సంపాదకులు బైసా దేవదాస్ శాలువ జ్ఞాపికతో సత్కరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఏఎన్‌యు వీసీ, ఇతర అతిథులు

ఘనంగా చిప్స్ కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు : చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజి వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె.గంగాధరరావు మాట్లాడుతూ ఫార్మసీ రంగానికి కృత్రిమ మేధ తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చునని అన్నారు. సెంట్రల్ రీసెర్చ్ లాబొరేటరీ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ దివాన్ మాట్లాడుతూ విద్య సమాజంలో సామాజిక మార్పు తీసుకువస్తుందన్నారు. విద్యా పరిశోధన ప్రధాన ఉద్దేశం శాస్త్రీయ పరిశోధనపై దృష్టి పెట్టడం, విద్యా రంగంలోని సమస్యలకు పరిష్కారాలను అందించడం అని అన్నారు. ఎన్ఆర్ఐ హాస్పిటల్ డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వి.ఎస్.కుమార్‌చౌదరి మాట్లాడు తూ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అనేది మందుల డిజైన్, చర్యలు, డెలివరీ, మందుల స్వభావానికి సంబంధించిన అధ్యయ నంలో గొప్ప విజ్ఞాన రంగాల గ్రూపు అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యా పరమైన అంశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. కళాశాల వార్సికోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. కార్యక్రమ ంలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కార్యదర్శి డాక్టర్ సి. ఎన్.శ్రీనివాస్, కోశాధికారి రాయపాటి గోపాలకృష్ణ, సహా కార్యదర్శి చుక్కపల్లి రమేష్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర పాల్గొన్నారు.

హిజ్రాలకు సిఐ కౌన్సెలింగ్

ప్రజాశక్తి మంగళగిరి : మంగళగిరి పట్టణంలో ఉన్న హిజ్రాలను పోలీస్ స్టేషన్ కు పిలిపించి శనివారం సిఐ వినోద్ కుమార్ కౌన్సిలింగ్ ఇచ్చారు. దుకాణాలు, శుభకార్యాలు జరిగే ప్రాంతాలకు వెళ్లి డబ్బులు ఇవ్వాలంటూ ప్రజలను బెదిరించ వద్దని అన్నారు. ఎవరైనా ఇష్టపూర్వకంగా ఇస్తే తీసుకోవాలని, బలవంతపు వసూళ్లకు పాల్పడవద్దని సూచించారు. తాసిల్దార్ వద్ద వారిని బైండోవర్ చేస్తున్నట్లు చెప్పారు. ఇకనైనా హిజ్రాలు పరివర్తన కలిగి, మార్పు చెంది జీవించాలని అన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్

విప్రోలో కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు కొలువులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రఖ్యాత బహుళజాతి కంపెనీ విప్రోలో తమ కళాశాల విద్యార్థులు ఇరువురు కొలువులు సాధించారని కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. విప్రో ఐటీ కంపెనీ ప్రతినిధులు ఫిబ్రవరి 9వ తేదీన తమ కళాశాలలో క్యాంపస్ ఆన్లైన్ ఎగ్జామ్, అనంతరం ఎగ్జామ్ లో సెలెక్ట్ అయిన విద్యార్థులకు కమ్యూనికేషన్ లాంగ్వేజ్ పై పరీక్షలు నిర్వహించారన్నారు. గత నెల 28వ తేదీన టెక్నికల్, హెచ్ఆర్ రౌండ్స్ నిర్వహించి ఎంపిక చేశారన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థినిలను కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో అభినందించారు. ప్రతి విద్యార్థికి చదువుతో పాటు ఉద్యోగ కల్పనే తమ కళాశాల లక్ష్యమని ప్రిన్సిపాల్ అన్నారు. టిపిఓ బాల కోటేశ్వరరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ ప్రతిభ అవార్డుకు ఎంపికైన ప్రిస్కిల్లా

ప్రజాశక్తి - వినుకొండ

ప్రిస్కిల్లా జయరాజ్

స్థానిక ఏ.బీ.ఎం కాంపౌండ్‌లోని జీనియస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపల్ ప్రిస్కిల్లా జయరాజ్ 'డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ జాతీయ ప్రతిభా అవార్డు'కు ఎంపిక య్యారు. దక్షిణ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఆర్.పి. ఎల్. టి. ఓ) సాహిత్యం, విద్య,సామాజిక సేవా రంగాల్లో 30 సంవత్సరాలుగా కృషి చేసినందుకుగాను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పి.నాగయ్య తెలియజేశారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 13న గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో పురస్కారం ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ అవార్డుకు ఎంపిక అయినందుకు గాను జీనియస్ స్కూల్ డైరెక్టర్ పి.జయరాజ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

చలివేంద్రం ప్రారంభిస్తున్న సురేంద్రబాబు

పిఏసిఎస్‌ల ద్వారా రైతులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి-ఈపూరు

పిఏసిఎస్‌ల ద్వారా రైతులకు నాణ్యమైన మెరుగైన సేవలు అందిస్తున్నామని అఫీషియల్ పర్సన్ ఇంచార్జ్ ఎన్ సురేంద్రబాబు అన్నారు. ఈపూరు పిఏసిఎస్ ఆధ్వర్యంలో కొండ్రముట్ల హెచ్పి పెట్రోల్ బంక్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పంటరుణాలు, నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను అందిస్తున్నామన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా పంటలను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఈవో పోకా కోటేశ్వరావు పాల్గొన్నారు.

సర్వజన ఆసుపత్రిలో రోగుల అవస్థలు

'అబా' విధానంతో గంటల తరబడి తప్పని తిప్పలు ...

ఆధార్ కార్డు నెంబర్ పైనే ఓపి ఇవ్వాలని కోరుతున్న రోగులు

ఓపీ చీటి కోసం వేచి ఉన్న రోగులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

వైద్యం బాగుంది. వైద్య సౌకర్యాలు దారుణంగా ఉన్నాయి. పేదలు రోగాలు చూయించుకునేందుకు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తుంటారు. వారికి రోగం తీవ్రతను బట్టి వెంటనే వైద్యసౌకర్యం అందించాల్సి ఉంటుంది. వీరికి ఓపి కార్డు దక్కాలంటే కష్టం అవుతోంది. అభా పద్ధతి వల్ల స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల అవస్థలు అంతా ఇంతా కాదు. సాంకేతికత పెరిగితే సేవలు సులభతరం కావాలి అయితే ఓపీ కావాలంటే ఓటిపి ఉండాల్సిందేనంటూ ప్రభుత్వం తెచ్చిన ఆబా (జై భారత్ హెల్త్ అకౌంట్) విధానం రోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. ఓటిపి కోసం రోగులు గంటల తరబడి క్యూలో వేచి చూడాల్సి వస్తోంది. స్మార్ట్ ఫోన్లు లేని వారు కొందరైతే, ఉన్నా సిగ్నల్స్ అందక కొందరు. ఈ ఆసుపత్రికి వచ్చే వారు నూటికి 90 శాతం చదువు రాని వారే. అందులో వృద్ధులు, ఇతరులు ఎక్కువగా ఉంటున్నారు. గతంలో ఆధార్ కార్డు నెంబర్ చెబితే ఓపి కార్డు ఇచ్చే వారు. మళ్లీ అదే విధానం తీసుకురావాలని రోగులు కోరుతున్నారు. ఆసుపత్రికి రోజూ 150 నుంచి 200మంది చికిత్స కోసం వస్తుంటారు. వీరంతా 'అబా' విధానాన్ని తీసివేసి పాత విధానాన్నే ప్రవేశపెడితే బాగుంటుందని కోరుతున్నారు.

ఓటిపి విధానంతో ఇబ్బంది పడుతున్నాం

గతంలో కొనసాగిన ఓపి విధానం బాగుండేది ఇప్పుడు కొత్త ఓటిపి విధానంతో గంటలు తరబడి వేచి ఉండాల్సి వస్తోం ది. ఓటిపి చెబితే తప్ప ఓపి చీటీ ఇవ్వ డం లేదు. అత్యవ సరంగా చూపించు కోవాల్సిన వారు ఓపీ చీటి కోసం గం టల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. **- షేక్ మౌలాలి**

పాత విధానమే బాగుంది

నేను నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతున్నా. డాక్టర్‌కు చూపించుకునేందుకు ఆసుపత్రికి ఉదయం వచ్చాను. 11.30 గంటలు అవుతున్నా ఓపీ చీటి తీసుకోలేదు. పాత విధానమే బాగుంది **- అంజమ్మ**

వాడకానికి మించి కరెంటు బిల్లు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

MIN/ENERGY CHRGS	3.80
FIXED CHARGES	10.00
CUSTOMER CHARGES	25.00
ELECTRICITY DUTY	0.12
INTEREST ON ED	0.00
SURCHARGE	25.00
GRID CHARGES	0.00
SHORT FALL/PMSG	0.00
OTHER CHARGES	0.00
ADJUSTMENTS	0.00
TRUE-UP (33/36)	47.92
FPPCA Charges (06.08/22)	82.77
FPPCA Charges (05/23)	91.46
FPPCA Charges (02/25)	1.60
Loss/Gain (+ / -)	0.33
GOVT SUBSIDY	0.00
BILL AMT	288.00
ARREARS	283.00
TOTAL DUE	571.00

నెల మొత్తం కేవలం రాత్రి పూట జీరో బల్బ్ మాత్రమే వాడుకున్నాం. వాడుకున్న యూనిట్లకు వచ్చిన బిల్లు రూ.3.80 పైసలు. అయితే అదనంగా అన్ని చార్జీలు కలిపి రూ. 284.20 పైసలుగా వేసి మొత్తం రూ.288 లుగా బిల్లు ఇచ్చారని విద్యుత్ వినియోగదారుడు వాపోయ్యారు. రూ. 3.80 పైసలు వాడుకుంటే రూ. 288లు కట్టమంటూ బిల్లు ఇచ్చారని లబోదిబోమంటున్నారు. గత నెల బిల్లు కట్టలేదనీ, ఈనెల బిల్లు (283 +288) కలిపి రెండు నెలలకు రూ.571లుగా వచ్చిందన్నారు. అయితే పోయిన నెల బిల్లుకు రు. 50 లు పెనాల్టీ కట్టాల్సి ఉందన్నారు. ఇప్పుడే ఇలా ఉంటే ఇక స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగిస్తే బిల్లు ఎంత వస్తుందోనని ఆందోళనలో ఉన్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ప్రకారం స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపాలని అదనంగా విధిస్తున్న చార్జీలను తగ్గించాలని వినియోగదారులు కోరుతున్నారు.

ఏఎంరెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో డ్రగ్ అన్వేషణ్ 2025

కార్యక్రమంలో మాట్లాడుతున్న శాంతి శ్రీనివాస్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామ పరిధిలోని ఏఎం రెడ్డి స్మారక పార్మసీ కళాశాలలో రెండు రోజులుగా డ్రగ్ అన్వేషణ్- 2025 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏఎం. రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల, విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల ఆచార్యులు డాక్టర్ ముత్యాల మురళీకృష్ణ సారథ్యంలో నిర్వహించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలలోని వివిధ కళాశాలల విద్యార్థులు, రీసర్చ్ స్కాలర్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొత్త ఔషధాన్ని ఫార్మసీ పరిశ్రమలు తీసుకురావడానికి ఎన్నో శాస్త్ర సాంకేతిక అధ్యయనాలు నిర్వహించాలని అందులో మొదటిగా మాలిక్యులర్ డాకింగ్ ప్రప్రదమైనదన్నారు. అనంతరం విద్యార్థులకు అధ్యాపకులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సి పాల్ డాక్టర్ భార్గవ్ భూషణ్, ఫార్మసిటికల్ కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ కె. నర్సుకుమారి, వివిధ విభాగాధిపతులు, అకడమిక డీన్ డాక్టర్ లక్ష్మీ సురేఖ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణులకు శాసనమండలిలో అవకాశం కల్పించాలి

ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు

మాట్లాడుతున్న తాటికొండ నరసింహారావు

ప్రజాశక్తి - వినుకొండ

స్వాతంత్రం సిద్ధించి ఏడున్నర దశాబ్దాలు దాటినప్పటికీ నాయీ బ్రాహ్మణులు ఓట్లు వేసే యంత్రాలుగా మిగిలిపోయారనీ, గత ప్రభుత్వంలో నాయీ బ్రాహ్మణులకు ఎమ్మెల్సీ ఇస్తామనే హామీని నెరవేర్చకుండా నిరాశకి గురి చేశారని కూటమి ప్రభుత్వంలోనైనా న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు ఆశాభావం వ్యక్తం చేశారు. వినుకొండలో జరిగిన విలేకరుల సమావేశంలో తాటికొండ నరసింహారావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులపై రాష్ట్రవ్యాప్తంగా హత్యలు అత్యాచారయత్నాలు అధికమవుతున్న దష్ట్యా రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కోరారు. అనాదిగా వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న నాయీ బ్రాహ్మణులకు పేటెంటు హక్కు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఆధునిక సెలూన్స్ ఏర్పాటు చేసుకునేందుకు యూనిట్‌కు రూ.10 లక్షల సబ్సిడీ రుణాల అందించాలని, రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు రాజధాని ఏరియాలో ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ జేఏసీ యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ కొర్నెపాటి నరేష్ ఎం బ్రహ్మం, వంగపాటి వాసు ముద్దపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కళాకారులు

సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు కళాకారుల వినతి

ప్రజాశక్తి - వినుకొండ

గుమ్మడి కళాపీఠం ఆధ్వర్యంలో ఐదు మండలాల కళాకారులతో శనివారం చలో కలెక్టరేట్ కార్యక్రమానికి ర్యాలీగా నరసరావుపేటకి బయలుదేరి వెళ్లారు. కళాకారులు ఆదరణ కోల్పోయి, ఇల్లు లేక సమస్యలతో బాధపడుతున్నామనీ, తమ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కి వినతి పత్రం ఇచ్చారు. తాము సహకరిస్తున్న కళాకారులందరికీ కూడా గుమ్మడి కళాపీఠం తరపున పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ర్యాలీలో వివిధ మండలాల నుంచి వచ్చిన కళాకారులు పాల్గొన్నారు.

సర్వసభ సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బారావు

పెన్షనర్ల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - అమరావతి

పెన్షనర్‌లకు సేవ చేయడం ఆనందంగా ఉందని పల్నాడు జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు మన్నం సుబ్బారావు అన్నారు. అమరావతి మండల యోగ ఆశ్రమంలో మండల పెన్షనర్ల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఉద్యోగంలో ఉన్నప్పుడు సేవ చేయడం కంటే ఉద్యోగం విరమణ తర్వాత సేవ చేయటం ఎంతో మిన్న అని కోటేశ్వరరావు అన్నారు. రిటైర్డ్ హెడ్మాస్టర్ తిమ్మయ్యను సన్మానించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీత, రాముడు, లక్షణ వేషాల్లో విద్యార్థులు

రామాయణాన్ని ప్రదర్శించిన విద్యార్థులు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

పట్టణంలోని కష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ముందస్తు శ్రీరామ నవమి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సీతారాముల కళ్యాణం వేడుకలలో రామాయణానికి సంబంధించిన వేషధారణలో చిన్నారులు అందరినీ ఆకట్టుకున్నారు. రామాయణంలోని ముఖ్య ఘట్టాలను విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు. కార్యక్రమం అనం తరం విద్యార్ధులకు వారి తల్లితండ్రులు పానకం వడపప్పు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం రామకష్ణ, శ్రీధర్ గుప్తా, డాక్టర్ సదాశివ రాజు, హరిష్ చంద్ర, పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్, శంకర నేత్రాలయం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నరసరావుపేట పట్టణం కోట సెంటర్‌లోని కోడెల శివప్రసాదరావు హాస్పిటల్‌లో ఉచిత నేత్ర మెగా వైద్యశిబిరం నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామకృష్ణ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రానున్న రోజులలో సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. వైద్య శిబిరంలో నరసరావుపేట పట్టణ, పరిసర ప్రాంతాల నుండి 628 మంది పాల్గొన్నారు. 214 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. గతంలో ఉచిత వైద్య శిబి రం ద్వారా కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచితంగా కళ్ళజోళ్ళను అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన జాతీయ స్థాయి ఎడ్ల పందేలు

బులెట్ కైవసం చేసుకున్న నంద్యాల సూర్యాపేట కంబైన్డ్ జత

ప్రజాశక్తి-తెనాలిరూరల్

గ్రామీణ వాతావరణం, రైతులు, ప్రాచీనక్రీడలను స్మరిస్తూ నిర్వహించిన ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలను ఆదరించిన తెనాలి ప్రాంత రైతులకు, ప్రజలకు తాను ఎప్పుడూ ఋణపడి ఉంటానని శుక్రవారం పోటీల ముగింపు సందర్భంగా కృష్ణ, గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. తన తండ్రి శివరామ కృష్ణయ్య జ్ఞాపకార్థం తెనాలి వ్యవసాయ మార్కెట్ కమిటి ప్రాంగణంలో మార్చి 29న తెలుగుదేశం పార్టి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన ప్రదర్శనలను ఏప్రిల్ 4న తన పుట్టినరోజును పురస్కరించుకుని ముగించుకోవడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చిన సుమారు 64 జతలు ఒంగోలు జాతి ఎడ్లు ప్రదర్శనలో పాల్గన్నాయని తెలిపారు. సీనియర్ విభాగంలో ప్రధమస్తానం కైవసం చేసుకున్న నంద్యాల, సూర్యాపేట కంబైన్డ్ ఎడ్ల జత యజమానికి బుల్లెట్ బండి ప్రదానం చేశారు. తొలత తపాలా శాఖ ప్రవేశపెట్టిన పోస్టల్ కవర్‌ను ఆలపాటి రాజేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులు ఆవిష్కరించారు. సీనియర్స్ విభాగంలో 10 ఎడ్ల జతలు తలబడ్డాయి. సీనియర్ విభాగంలో విజేతలు నంద్యాల జిల్లా పెదకోట్టల కు చెందిన జోరెడ్డి కేశవరెడ్డి, సూర్యాపేట హుజూర్ నగర్ కు చెందిన ఎఎస్పి సుంకి సురేందర్ రెడ్డి, సాకిత్ రెడ్డి, సారికా రెడ్డి కంబైన్డ్ జత ఎడ్లు నిర్ణీత సమయంలో 3619.9 అడుగులు లాగి మొదటి బహుమతి గెలుపొందాయి. గుంటూరు జిల్లా తాడేపల్లి కి చెందిన ఎల్వీఆర్ మెమోరియల్ లంకిరెడ్డి నిక్షేత్ రెడ్డి ఎడ్ల జత (33 94.10 అడుగులు) రెండో బహుమతి రూ.1 లక్ష రూపాయలు నగదు ప్రోత్సాహకం, గుంటూరు జిల్లా ప్రత్తిపాడు పెదగొట్టిపాడుకు చెందిన జిఎల్ఆర్ బుల్స్ గరికపాటి లక్ష్మయ్య చౌదరి, నాగర్ కర్నూలు తాడూరు యాదిరెడ్డి పల్లె కు చెందిన టిసిఆర్ బుల్స్ అఖిలేష్ రెడ్డి కంబైన్డ్ ఎడ్ల జత (33 51.8 అడుగులు) మూడో బహుమతి సాధించి రూ. 90 వేలు నగదు ప్రోత్సాహకాన్ని గెలుచుకున్నాయి. నాలుగో బహుమతి రూ. 70 వేలు, ఐదో బహుమతి రూ. 60 వేలు, ఆరో బహుమతి రూ. 50 వేలు, ఏడో బహుమతి రూ. 40 వేలు, ఎనిమిదో బహుమతి రూ. 30 వేలు, తొమ్మిదో బహుమతి రూ. 20 వేలు, పదో బహుమతి రూ. 15 వేలు నగదు ప్రోత్సాహకాలతో పాటు, జ్ఞాపికలను ముఖ్య అతిధులు అందజేశారు. కార్యక్రమంలో దెందులూరు, బాపట్ల, తాడికొండ ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, వేగేశన నరేంద్ర వర్మ, తెనాలి శ్రావణ్‌కుమార్, గుంటూరు మేయర్ షేక్ సజీల, ఎపిఎస్ఆర్టిసి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ప్రముఖ ఒంగోలు జాతి గిత్తల సంరక్షకులు ముళ్ళపూడి నరేంద్రనాథ్, బ్రెజిల్ దేశస్థుడు బ్రదర్ మార్చిలో, సూరాపనేని రాధాకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బండను లాగుతున్న ఎడ్ల జత.. మొదటి బహుమతిగా బుల్లెట్ ప్రదానం చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులు

కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి యునైటెడ్ ఎలక్ట్రిసిటి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ తెనాలి డివిజన్ కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలో విజయవాడ ధర్నాను జయప్రదం చేయాలని తెనాలి డివిజన్ యూనియన్ గౌరవాధ్యక్షులు కొలిపర బాబు ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక టిడ్కో కాలని విద్యుత్ ఉపకేంద్రం వద్ద చలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరించారు. ఏప్రిల్ 7న విజయవాడ ఎపిసిపిడిసిఎల్ సిఎండి కార్యాలయం వద్ద ధర్నాలో విద్యుత్ శాఖ కార్మికులు పాల్గనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాబు ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల్లో నాయకులు ఇచ్చిన హామీలు ఇప్పటివరకూ అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. అందుకు ప్రభుత్వం ఒక్క అడుగు ముందుకు వేయకపోవడంపట్ల ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ విధానంలో కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. దశాబ్దాలు తరబడి విధులు నిర్వహిస్తున్నవారిని రెగ్యులర్ చేయకపోవడం అన్యాయమన్నారు. పెయిడ్ సెలవు దినాలకు సంవత్సరాల తరబడి వేతనాలు చెల్లించకపోవడం చట్ట విరుద్ధమన్నారు. కనీసం ఆర్జిత సెలవులు కార్మికులకు వర్తించకపోవడంపై మండిపడ్డారు. కార్మికుల ప్రాణాలకు భద్రత కరువయ్యిందని, ప్రభుత్వాలు మారినా కాంట్రాక్ట్ కార్మికులకు ఒరిగిందేమీ లేదని అన్నారు. కార్యక్రమంలో గుంటూరు నాగరాజు, బాజి, శేఖర్, విక్రమ్, ఎస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చలో విజయవాడ పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

ఉండవల్లి రైతులకు అదనపు ప్యాకేజీ ఇవ్వాలి : రైతు సంఘం

ప్రజాశక్తి- తాడేపల్లి

రాజధాని ముఖ దూరంగా ఉన్నా ఉండవల్లి గతంలో పోలింగ్లో ఇవ్వని రైతులకు అదన ప్యాకేజీ ఇవ్వాలని రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జన్న శివశంకర రావు డిమాండ్ చేశారు. పెద్ది వీరస్వామి అధ్యక్షతన శనివారం ఉండవల్లి ప్రజా సంఘాల కార్యాలయంలో రాజధాని రైతు సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిడి ఎక్స్ప్రెస్ రోడ్డు నిర్మాణంలో, రోడ్డు వెడల్పు సందర్భంగా నష్టపోయే బాధితుల తో మాట్లాడి స్పష్టత ఇవ్వాలని కోరారు. ఉండవల్లి విధించిన యు,వన్,రిజర్వ్ జోన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన అ కాల వర్షాల వల్ల రంగు మారిన పసుపు, జన్న, మొక్కజన్న, మిర్చి దగ్గర పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజధాని రైతు సంఘం కార్యదర్శి కే ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉండవల్లి రైతులకు సముచిత రీతిలో ప్లాట్లు కేటాయించాలని కోరారు. సమావేశంలో గణేష్, నాగేశ్వరరావు, సాంబశివరావు, టీ బక్కి రెడ్డి, ఈమని రామారావు, పి గాంధీ, జి సాంబశివరావు పాల్గొన్నారు.

టిడిపి సోషల్‌మీడియా సీమరాజాపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి - మంగళగిరి

మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు మీద అసభ్యకర పోస్టులు పెట్టిన టీడీపీ సోషల్ మీడియా సీమ రాజా పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైఎస్సార్సీపీ నేతలు శనివారం మంగళగిరి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ సీఐ డి వినోద్ కుమార్ కు ఫిర్యాదు అందజేశారు. మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నేతలు ఈ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నవరత్నాల నారాయణమూర్తి, గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి కసినేడి బాజీ గంగాధర్, మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, మంగళగిరి మండల అధ్యక్షులు నాలి వెంకటకఅష్ణ, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు సయ్యద్ గౌస్ మొహిద్దిన్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్ఛార్జ్ భీమిరెడ్డి శరత్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కలకోటి సునీల్ కుమార్, మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శి ఆర్దల మనీష్ కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణ పోలీస్ స్టేషన్లో టిడిపి సోషల్ మీడియా సీమరాజుపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన వైసిపి నాయకులు

మంగళగిరి ఆటోనగర్‌లో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఆటోనగర్లో మోటర్ టెక్నీషియన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై రవీంద్రనాయక్, మోటార్ టెక్నీషియన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అబ్దుల్లా ఖాన్, ఉపాధ్యక్షులు షేక్ అజీమ్, సెక్రెటరీ పఠాన్ రియాజ్ ఖాన్, జాయింట్ సెక్రెటరీ షేక్ ఉమర్ సమీముల్లా సత్యనారాయణ, మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన పట్టణ ఎస్ఐ

రేపటి నుంచి ఇంటర్ మొదటి సంవత్సర అడ్మిషన్లు

ప్రజాశక్తి - చేబ్రోలు

ఈనెల 7వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు మరియు బ్రిడ్జి కోర్సు తరగతులు ప్రారంభమవుతాయని సూర్యదేవర నరసయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.సుచరిత తెలియజేశారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సిఇసి, హెచ్ఈసి కోర్సులు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో నిర్వహించబడతాయని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం తరగతులు ఏప్రిల్ ఒకటో తేదీ నుండి ప్రారంభమైనట్లు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన నోట్ బుక్స్ మరియు టెక్స్ బుక్స్ పంపిణీ చేశారు.

భవాని జ్ఞాపకార్థం అన్నదానం

ప్రజాశక్తి - చేబ్రోలు

మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పొన్నూరు పట్టణానికి చెందిన భవాని జ్ఞాపకార్థం పొన్నూరు విద్యానగర్ వఅద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి సహకరించిన గోపిశెట్టి భూలక్ష్మి మరియు తిరుమల శెట్టి ఉమా శంకర్ సహకారంతో మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఈసీ నెంబర్ పోలిశెట్టి విజయ్ కుమార్ భవాని తండ్రి ఆంజనేయులు ఆశ్రమం మేనేజ్మెంట్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

123వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

న్యాయస్థానాలు గతంలో వెలువరించిన తీర్పుల ప్రకారం అమలు జరపవలసిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వం పై ఉందని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు చెప్పారు. తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం ఏ సి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శనివారం నాటికి 123 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఎం గురవయ్య, శివకుమారి, ఎస్.కె ఇమాంబి, ఈ సారమ్మ, యు రమణ కూర్చున్నారు. దీక్షలను నాయకులు వేముల దుర్గారావు, కూరపాటి స్టీవెన్, కే ఆదినారాయణ ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ యాజమాన్యం, కార్మికులను కూర్చోబెట్టి సమస్యను సామరస్యంగా పరిష్కరించవలసిన ప్రభుత్వం వెంటనే స్పందించవలసిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆశీర్వాదం, బి.అంకయ్య, వై. యెహోషువ, ఎ.విజయశ్రీ, బి.సూర్యప్రకాశరావు, ఆర్. ఇస్రాయిల్, ఎండి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

రేపు చిలకలూరిపేటలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ఈ నెల 7వ తేదీన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను చిలకలూరిపేట పట్టణంలో నిర్వహించనున్నట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ఉదయం 10 గం.లకు పీజీఆర్ఎస్ ప్రారంభమవుతుంద న్నారు. పీజీఆర్ఎస్ కార్యక్ర మాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు మరింత చేరువ చేసేందు కు నియోజకవర్గాల స్థాయిలో నిర్వహిస్తున్నామని, దానిలోభాగంగా తొలిసారిగా చిలకలూరిపేట నియోజక వర్గాన్ని ఎంపిక చేయడం జరిగింద న్నారు. ఈ అవకాశాన్ని నియోజక ప్రజలు వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఫిర్యాదులు స్వీకరించేందుకు ఒక అధికారి అందుబాటులో ఉంటారన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న పాఠశాల డైరెక్టర్ బొల్లా గిరిబాబు

రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభం

ప్రజాశక్తి - పిడుగురాళ్ల

రాష్ట్ర స్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల్లో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. టోర్నమెంట్‌ను పాఠశాల డైరక్టర్ బొల్లా గిరిబాబు ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ ఆర్డీ ప్రసాద్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుం దన్నారు. ఈ క్రీడల్లో 320 మంది క్రీడాకారులు పాల్గొంటు న్నారని తెలిపారు. మెదటి రోజు జరిగిన పోటీలలో పల్నాడు, నెల్లూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన టీంలు సెమీ ఫైనల్‌కు చేరుకున్నాయని తెలిపారు. పల్నాడు జిల్లా టీంలో ప్రతిభ కనబరిచిన ఆక్స్‌ఫర్డ్ సంస్థలకు చెందిన విద్యార్థి వసంత్ నాయకును రాష్ట్ర కార్యవర్గం ఆంధ్ర ప్రదేశ్ టీంకి ఎంపిక చేస్తా రని, అందుకు అయ్యే ఖర్చు మెత్తం ఆంధ్ర ప్రదేశ్ టెన్నిస్ బాల్ అసోసియేషన్ వారే స్పాన్సర్ చేస్తారని అన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ అభినందించారు.

జాబ్‌డ్రైవ్‌కు హాజరైన విద్యార్థులు

టిజెపిఎస్‌లో టెక్ మహింద్రా జాబ్‌డ్రైవ్

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక టిజెపియస్ కళాశాలలో శనివారం ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ టెక్ మహింద్ర కంపెనీ డిగ్రీ, పి.జి పూర్తి చేసిన, ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు జాబ్‌డ్రైవ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.వి.బ్రహ్మం మాట్లాడుతూ చదువుతోపాటు అభివ్యక్తి నైపుణ్యాలు, సామాజిక పరమైన అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ జాబ్ డ్రైవ్‌లో 368 విద్యార్థులు పాల్గని ప్రిన్సిపాల్ డాక్టర్ బివిహెచ్ కామేశ్వరశాస్త్రి తెలిపారు. కార్యక్రమంలో పిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి ప్లేస్‌మెంబ్ అధికారి సి.హెచ్.చంద్రశేఖర్‌రావు, కమిటి సభ్యులు జి.సురేష్‌కుమార్, బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీచక్ర వైద్యశాలలో నేడు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - తెనాలి : రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక లెక్చరర్స్ కాలనీ లోని శ్రీ చక్ర వైద్యశాలలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహిస్తు న్నట్లు డాక్టర్ కమ్మెల హరీష్ చెప్పారు. ఆసుపత్రి ఆవరణలో శనివారం కార్యక్రమం వివరాలతో కూడిన కరపత్రాన్ని వైద్య బృందంతో కలిసి ఆయన ఆవిష్కరించారు. రెయిన్‌బో బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు నవీన్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రాణపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం పునరుజ్జీవం ఇచ్చినట్టేనని, తలసేమియాతో బాదపడుతున్న చిన్నారులకు సేకరించిన రక్తాన్ని ఉచితంగా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీచక్ర హాస్పిటల్ చైర్మన్ కమ్మెల శ్రీనివాసరరావు, డాక్టర్ మోహన పాల్గొన్నారు.

ఉత్సాహంగా ప్రారంభమైన నాటకోత్సవాలు

సర్రాజు బాలచందర్‌కు పుచ్చలపల్లి సుందరయ్య పురస్కారం

పుచ్చలపల్లి సుందరయ్య పురస్కారాన్ని అందుకుంటున్న సర్రాజు బాలచందర్... వివిధ నాటికల్లోని సన్నివేశాలు

ప్రజాశక్తి - యడ్లపాడు

తన జీవితాన్ని సమాజసేవకు అంకితం చేసిన మహోన్నత వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని వక్తలు పేర్కొన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య కళానిలయం 22వ జాతీయస్థాయి నాటిక పోటీలు శుక్రవారం రాత్రి యడ్లపాడులో ప్రారంభం అయ్యాయి. ముందుగా సుందరయ్య చిత్రపటానికి సిపిఎం నాయకులు, పరిషత్ నిర్వహకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం తొలిరోజు ప్రదర్శనలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా రంగస్థలానికి దశాబ్దాల పాటు ఎనలేని సేవలు అందించిన గుంటూరు సంస్కఅతి వ్యవస్థాపకులు సర్రాజు బాలచందర్‌కు పుచ్చలపల్లి సుందరయ్య పురస్కారాన్ని అందించి కళానిలయం ప్రతినిధులు సత్కార పత్రాన్ని అందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అజో, విభో కందాళం ఫౌండేషన్ ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ బాలచందర్ జీవిత గ్రంథాన్ని ఆవిష్కరించారు. డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు, అరుణకుమారి దంపతులు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో నాటక రచయితలు, పి.మృత్యుంజయరావు, జరుగుల రామారావు, సిపిఎం నాయకులు వై రాధాకృష్ణ, పోపూరి సుబ్బారావు, టి కోటేశ్వరరావు, నూతలపాటి కాళిదాసు, జరుగుల శంకరరావు, టీవీ మల్లికార్జునరావు, ప్రజాగాయకులు పి.వి. రమణ, లెనినా పాల్గొన్నారు.

చిగురుమేఘం నాటిక

ఒక రైతు తన కొడుకుని డాక్టర్‌గా తయారుచేస్తాడు. పట్టణంలో కార్పొరేట్ హాస్పిటల్‌లో స్థిరపడిన అతడు, భార్య చెప్పినదే వేదంగా జీవనం సాగిస్తాడు. పదేళ్లకు తల్లిదండ్రులు రావడంతో, కొడుకు కోసం తెచ్చిన బంగారు గొలుసును అతని మెడలో వేసి ఆనందిస్తారు. కానీ సరైన వైద్యం లేక తల్లి తన చేతిలోనే మరణిస్తే, అతని లోకం తలకిందులవు తుంది. గ్రామాల్లో వైద్యం అందక ఎన్నోమందీ ప్రాణాలు కోల్పోతున్నారనే నిజం అతనిని కలచివేస్తుంది. భార్య, సంపదను వదిలి, గ్రామీణులకు సేవచేయాలని సంకల్పిస్తాడు. అమరావతి ఆర్ట్స్ (గుంటూరు) ప్రదర్శించిన ఈ నాటికకు కావూరి సత్యనారాయణ రచించగా, ఏపూరి హరిబాబు దర్శకత్వం వహించారు.

కిడ్నాప్ నాటిక...

నేటి సమాజంలో యువత స్వార్థ జీవనాన్ని ఆశ్రయిస్తూ, తల్లిదండ్రులను దూరంగా ఉంచుతున్నారు. వ్యక్తిగత స్వేచ్ఛ, ఆర్థిక స్వావలంబన పేరుతో కుటుంబ బంధాలను నిర్లక్ష్యం చేస్తున్నారు. అయితే, వందల కొద్దీ పుస్తకాలు చదివితే వచ్చే విజ్ఞానం కంటే, మన ఇంట్లో ఉన్న పెద్దవారి అనుభవజ్ఞానం ఎంతో విలువైనది. వారు చెప్పే మాటల్లో ఏళ్ల తడిసిన జీవన సత్యాలు, సంస్కార బీజాలు దాగి ఉంటాయి. ఉషోదయ కళానికేతన్ (కట్రపాడు) వారి ఈ నాటికను చెరుకూరి సాంబశివరావు రచన, దర్శకత్వం వహించారు.

విడాకులు కావాలి నాటిక...

దాంపత్య జీవితంలో అభిప్రాయ భేదాలు, అపోహలు సహజమే కానీ వాటిని ఉదాసీనంగా తీసుకోకుండా పరస్పరం అర్థం చేసుకోవడం ముఖ్యము. ఒకరిపై ఒకరు పంతాలకు పోకుండా, మనసు విప్పి మాట్లాడుకుంటే అనేక సమస్యలు పరిష్కారం అవుతాయి. పనుల విభజన ద్వారా భారాన్ని తక్కువ చేసుకోవడం, పరస్పరం సహకరించడం దాంపత్య బంధాన్ని మరింత బలపరుస్తాయి. అహంకారాన్ని పక్కన పెట్టి, సంయమనం పాటిస్తూ, మన్నించుకునే గుణం కలిగి ఉంటే సఖ్యమైన జీవితం సాధ్యమవుతుంది. ప్రేమ, సహనం, సహకారం ఉంటే దాంపత్య జీవితం ఆనందంగా గడిచే అవకాశం ఉంది. వల్లూరి శివప్రసాద్ రచనకు, గంగోత్రిసాయి దర్శకత్వం వహించిన అరవింద ఆర్ట్స్(తాడేపల్లి) వారి 'విడాకులు కావాలి' నాటిక.

కిమ్స్ శిఖరలో ప్లెక్స్‌థెరపి ద్వారా చికిత్స

ప్రజాశక్తి - గుంటూరు

అపాయస్థితిలో కాలేయ మార్పిడి లేకుండానే మహిళకు గుంటూరులోని కిమ్స్‌శిఖర ఆసుపత్రిలో విజయవంతంగా చికిత్స అందించారు. 25 ఏళ్ల యువతి ఎలుకల మందు సేవించి, తీవ్రమైన జాండీస్, కాలేయ వైఫల్యంతో వారం రోజులక్రితం కిమ్స్-శిఖర ఆసుపత్రిలో చేరింది. గ్యాస్ట్రో ఎంటరాలజిస్టులు డాక్టర్ ప్రసన్నకుమార్, డాక్టర్ ప్రతాప్‌మౌళి, డాక్టర్ విష్ణుప్రసాద్, నెఫ్రాలజిస్టులు డాక్టర్ శరత్‌చంద్ర నేతృత్వంలోని వైద్యబృందం ఆమెను ఐసియులో చేర్చి అత్యవసర చికిత్స ప్రారంభించారు. ఎలుక మందులో ఉన్న విషప్రభావంతో ఆమె కాలేయం తీవ్రంగా దెబ్బతిందని, అంతర్గత రక్తస్రావం, జాండీస్‌తో బాధపడు తున్నట్లు గుర్తించారు. సాధారణంగా ఇటువంటి పరిస్థితుల్లో కాలేయ మార్పిడి తప్పనిసరి అని, కానీ దాత కాలేయం అందుబాటులో లేకపోవడం వలన వైద్యులు ఆధునిక వైద్య సాంకేతికత అయిన ప్లెక్స్ థెరపీ-ప్లాస్మా ఎక్స్ఛేంజ్ థెరపీని వినియోగించామన్నారు. ఈ ఆధునిక విధానం ద్వారా రక్తంలోని విషకర్మలను ప్రత్యేకమైన రక్త శుద్ధి పద్ధతితో తొలగిస్తామని, సమయానికి తీసుకున్న వైద్య నిర్ణయం, ఆధునిక సాంకేతికత ద్వారా ఒక వారం రోజులలోనే రోగిని కోలుకునేలా చేసిందన్నారు. ఈ కేసు ద్వారా ప్లెక్స్ థెరపీ ప్రాణ రక్షణలో ఎంత కీలకమో అర్థం అవుతుందని, అలాగే కిమ్స్-శిఖర వైద్య బృందం నైపుణ్యం ఎంత ఉన్నతమో మరోసారి నిరూపితమైందని వైద్యులు తెలిపారు. ఇది కాలేయ వైఫల్యం గురైన మరిన్ని రోగులకు కొత్త ఆశలు కలిగిస్తోందన్నారు.

రోగితో కిమ్స్ శిఖర వైద్యబృందం

1993 ఘటన ఇతివృత్తంగా '23' సినిమా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : చిలకలూరిపేటలో 1993 మార్చిలో జరిగిన బస్సు దహనం ఘటనలో 23 మంది మృత్యువాత పడిన ఘటన ఇతివృత్తంగా 23 అనే టైటిల్‌తో తీసిన సినిమా యూనిట్ శనివారం గుంటూరులోని పియోనెక్స మాల్ థియేటర్‌ను సందర్శించింది. చిత్ర దర్శకులు రాజ్ రాచకొండ దర్శకత్వంలో మాజీ ఎమ్.పి రాయపాటి సాంబశివరావు మనవడు 'తేజ' హీరోగా నిర్మించిన ఈచిత్రంలో చుండూరు, కారంచేడులో దళితులపై దాడులు, చిలకలూరిపేట బస్సు దహనం, వంటి వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తీస్తామని దర్శకుడు రాజ్ రాచకొండ తెలిపారు. రెండు మూడు వాస్తవ ఘటనలను సినిమాలో చూపించామన్నారు. కోర్టు సినిమా తరహాలో ఈ సినిమా కూడా అందరినీ ఆకట్టుకుంటుందన్నారు. హీరో తేజ, హీరోయిన్ తన్మయి మాట్లాడుతూ ఈ సినిమాలో నటించడం తనకు మంచి అనుభవంను ఇచ్చిందన్నారు. వాస్తవ ఘటనలతో సినిమా తీయాలన్న సంకల్పంతో తీసినట్టు వివరించారు.

కొనసాగుతున్న అదనపు బాదుడు

వీక్షణం

విద్యుత్ ఛార్జీల పెంపుపై ప్రజల్లో అసంతృప్తి పెరుగు తోంది. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను పెంచబోమని, అదనపు భారం నుంచి మినహాయింపు ఇస్తామని ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వం బాటలోనే పయనిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. వినియోగించుకున్న వాస్తవ యూనిట్లకు అయ్యే బిల్లు కన్నా గత ప్రభుత్వం మాదిరిగానే అదనపు భారం బాదేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాదుడే.. బాదుడు అంటూ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి అప్పటి వైసిపి ప్రభుత్వంపై దండ యాత్ర చేసిన టిడిపి నాయకులు గత 10 నెలలుగా వివిధ రూపాల్లో విద్యుత్ బిల్లుల భారాన్ని మోపుతున్నారు. చిలకలూరిపేటలో ఒక ఇంటికి డోర్ లాక్ చేసి జీరో క్యాండిల్ బల్బుతో మాత్రమే విద్యుత్‌ను వినియోగించుకోగా ఆ ఇంటికి మూడు యూనిట్లకు వచ్చిన అసలు బిల్లు రూ.3.80 పైసలు కాగా నాలుగేళ్లపాటు అదనపు బిల్లు రూ.284.20 పైసలతో కలిపి చెల్లించాల్సిన బిల్లు రూ.288గా నిర్ధారిస్తూ జారీ చేసిన వైనం తెలిసింది. గత ప్రభుత్వ హయాంలో 36 నెలలపాటు ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేసేలా నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు 33 నెలల నుంచి ట్రూ అప్ వసూలు చేశారు. కూటమి ప్రభుత్వంలోనూ బాదుడు కొనసాగుతోంది. అంతేగాక 2022, 2023, 2024, 2025 ఎఫ్‌పిపిసిఏ ఛార్జీలు కూటమి ప్రభుత్వం కూడా వసూలు చేస్తోంది. 2022 వరకు వైసిపి ప్రభుత్వం వసూలు చేయగా 2023 నుంచి 2025 సంవత్సరానికి అదనపు ఛార్జీల భారం కొనసాగిస్తోంది. దీంతో గత ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి తేడా ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అలాగే గుజ్జన గుండ్ల పరిధిలో 122 యూనిట్లకు రూ.453 అసలు ఛార్జీ కాగా అదనపు ఛార్జీల భారం రూ.484తో కలిపి మొత్తం రూ.937 బిల్లు జారీ చేశారు. అసలు వినియోగానికయ్యే బిల్లు కన్నా అదనపు భారం అంతే స్థాయిలో ఉండటం ద్వారా కూటమి ప్రభుత్వమూ బాదుడు కొనసాగిస్తోంది. గతంలో భారీగా సంక్షేమ పథకాలు అమలు చేసినా వైసిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు, చెత్త పన్ను వంటి అసంబద్ధమైన చర్యలపై ప్రజలలో తీవ్ర అసంతృప్తి ఏర్పడింది. ఫలితంగా ఎన్నికల్లో వైసిపి ఘోర పరాజయం మూటగట్టుకుంది. అప్పట్లో ప్రజల్లో ఉన్న అసంతృప్తిని సొమ్ము చేసుకునేందుకు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను పెంచబోమని ఎన్నికల ప్రచార సభల్లో చెప్పినా అధికారంలోకి రాగానే ఛార్జీల పెంపునకు పచ్చజెండా ఊపారు. విద్యుత్ రెగ్యులేటరీ అథారిటీ ఇచ్చిన నివేదికకు అనుగుణంగా సర్దుభాటు పేరుతో ఛార్జీల పెంపునకు టిడిపి కూటమి ప్రభుత్వం అంగీకరించింది. నాలుగేళ్ల క్రితం పూర్తిగా బిల్లులు చెల్లించినా ఇప్పుడు భారం మోపం ఏమిటని వినియోగ దారులు ప్రశ్నిస్తున్నారు. వినియోగంతో సంబంధం లేకుండా ఛార్జీల భారం మోపుతున్నారన్న వాదనను టిడిపి, జనసేన నాయకులు ఖండించలేకపో తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 18 లక్షల మంది వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం కొనసాగుతోంది. తాము ఛార్జీల భారం మోపినా ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేశామని, కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయకుండానే అదనపు ఛార్జీల భారం కొనసాగించడంపై వైసిపి నేతలు విమర్శిస్తున్నారు. 2014-2019 మధ్య టిడిపి ప్రభుత్వ నిర్వాకం వల్లే తాము అదనపు భారం వేయాల్సి వస్తుందని అప్పటి సిఎం జగన్ చెప్పేవారు. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం వైసిపి ప్రభుత్వ నిర్వాకం వల్లే ఛార్జీల సర్దుబాటును అమలు చేయాల్సి వస్తుందని చెబుతోంది. రెండు ప్రభుత్వాలు ప్రజలపై అదనపు భారం మోపేందుకు ప్రాధాన్యత ఇచ్చాయని ప్రజల్లో చర్చ జరుగుతోంది.

(ఎ.వి.డి.శర్మ)